VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

20/124

24·1·75

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

కాశ్మీర్‌పై తుది చర్చలకు అబ్దుల్లా ఢిల్లీ రాక

న్యూఢిల్లీ జనవరి 23

కాశ్మీరు భవితవ్యంపై ఒప్పందానికి తుది రూపం యిచ్చేందుకుగాను షేక్ అబ్దుల్లా నేడిక్కడకు తిరిగి వచ్చారు

గత వారంలో జమ్మూ వెళ్ళిన షేక్ అబ్దుల్లా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలు కొనసాగించగలరని భావిస్తున్నారు

సంపుటి 24 సంచిక 286 | విజయవాడ 24—1—75 శుక్రవారం | 6 పేజీలు 25 పైసలు

కొచ్చిన్ నుండి ప్రారంభమైన

యువ మహిళా జైత్రయాత్రా దళం కడప జిల్లాలో ప్రవేశం

చిట్టివలసలో ఢిల్లీ, ఇంఫాల్ దళానికి అపూర్వ స్వాగతం

కడప, జనవరి 23

కొచ్చిన్ నుండి బయలుదేరిన యువ మహిళా ఎర్రజెండా జైత్ర యాత్రా దళం ఈ నెల 20 తేదీ సాయంకాలం కర్నూలు జిల్లా ఆలూరుద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించింది

కర్నూలు, అనంతపురం జిల్లాల్లో జైత్ర యాత్రాదళం కార్యక్రమాన్ని ముగించుకొని నిన్న మధ్యాహ్నం కడప జిల్లాలో ప్రవేశించింది.

జమ్మలమడుగు తాలూకాలోని దేవగుడి గ్రామం సరిహద్దులోకి ఎర్రజెండాతో వున్న మినీబస్సు రాగానే రెండువందల మంది యువకులు, ప్రజలు పెద్దపెట్టున హర్షధ్వానాలతో స్వాగతమిచ్చారు గ్రామాలలో పర్యటన చేస్తూ, రాత్రి ప్రొద్దుటూరు పట్టణం చేరింది. దారిలో పీతంపల్లి గ్రామంలో ప్రజలు రూపాయల నోట్ల దండలతో స్వాగతం యిచ్చారు.

ప్రొద్దుటూరులో 5 వేలమంది ప్రజలతో పెద్ద స్వాగతసభ జరిగింది. ఈ బహిరంగసభకు కడప జిల్లా యువజన నాయకులు శ్రీ వీరారెడ్డి అధ్యక్షత వహించారు. కొచ్చిన్‌నుండి వచ్చిన యువ మహిళాదళ నాయకురాండ్రు కుమారి సునీతా చక్రవర్తి (రాజస్థాన్), జయారాయ్ చౌదరి (ఢిల్లీ), శ్రీమతి విజయలక్ష్మి (ఆంధ్రప్రదేశ్), కుమారి ప్రేమపావనిగార్లు మాట్లాడుతూ, రెండు మాసాలనుండి సాగుతున్న యీ అపూర్వ జైత్రయాత్రలో తమ ఆసక్తికరమైన అనుభవాలను, దారి పొడుగునా ఎర్రజెండావద్ద కనపరచిన ఆదరాభిమానాలను [illegible] స్వామ్యాన్ని సోషలిజం ఒక్కటే సాధించగలదని, భారతదేశంలో సోషలిస్టు సమాజ స్థాపనకు భారత కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన జరుగుతున్న మహత్తర పోరాటంలో యువ మహిళలు, మహిళలు ఇతర వర్గాల ప్రజలంతా సమీకృతులై పోరాడాలని ఉద్బోధించారు.

నేటి ఉదయం ప్రొద్దుటూరు నుండి బయల్దేరిన యీ దళంకు దారిలో పల్లవోలు, అక్కిపేట, రామనపల్లి, అలంఖాన్‌పల్లి, తదితరగ్రామాలలో పేదప్రజలు ఉత్సాహపూరితమైన స్వాగతమిచ్చారు. భూస్వాముల దౌర్జన్యంవల్ల, దాయాదులవల్ల హరిజనులు తీవ్రంగా నష్టపోయిన రామనపల్లి గ్రామంలో కూడా ఈ దళానికి పేదప్రజలు ఎంతో ఆప్యాయతతో స్వాగతమిచ్చారు. సాంప్రదాయమైన డప్పులతో, గ్రామ ప్రజల నినాదాలతో దారిపొడుగునా ఉత్సాహపూరితమైన కార్యక్రమాలతో ఉదయం 11 గంటల తర్వాత యువమహిళాదళం కడప పట్టణం చేరుకున్నది.

కడపపట్టణంలో ఎర్రజెండాకు పార్లమెంటుసభ్యులు శ్రీ ఈశ్వరరెడ్డి, జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ శివరామిరెడ్డి, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ జె వెంకట్రామిరెడ్డి, విద్యార్థినాయకులు శివాజీ కిషోర్ తదితరులు రెండు వందలకు పైగా విద్యార్థులు, యువకులు, కార్మికులతోసహా ఘనస్వాగత మిచ్చారు తర్వాత కడప పట్టణంలో ఎర్రజెండాతో ఊరేగింపు జరిగింది

దళంవెంట కడపజిల్లా హంసవేణు బుర్రకథ దళం, ఇద్దరు గాయకులతో కలిసి మొత్తం ఐదుమందితోకూడిన సాంస్కృతిక దళం, దారిపొడుగునా గేయాలతో, బుర్రకథలతో ప్రజలను ఆకర్షిస్తున్నది.

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీ శ్రీనివాసులు నాయుడు ఎర్రజెండా దళానికి, రాష్ట్ర సంఘం తరపున బాధ్యులుగా కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా జైత్రయాత్ర ముందుకు సాగుతున్నది.

చిట్టివలసలో

విశాఖపట్నం, జనవరి 23

ఢిల్లీ ఇంఫాల్‌లనుండి రెండు వేర్వేరు జైత్రయాత్రలుగా బయల్దేరి పశ్చిమ బెంగాల్‌లో కలిసి విజయవాడకు వస్తున్న ఎర్రజెండా జైత్రయాత్ర నిన్న ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించింది ఈ ఎర్రజెండా పశ్చిమ బెంగాల్, ఒరిస్సాలలో పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకుని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంద్వారా ఆంధ్రప్రదేశ్ సరిహద్దులలో ప్రవేశించింది.

ఇచ్ఛాపురంలో శ్రీకాకుళం జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి.ఆర్. ప్రసాద్ నాయకత్వాన పెద్ద సంఖ్యలో విద్యార్థులు,

(మిగతా 5 వ పేజీలో)

జలియన్‌వాలాబాగ్ నుండి వచ్చిన ఎర్ర జెండా జైత్రయాత్రకు హైదరాబాదులో స్వాగతం

కన్యాకుమారి దళానికి నెల్లూరు జిల్లాలో స్వాగతం

నెల్లూరు, జనవరి 23

కన్యాకుమారినుండి బయలుదేరిన యువ కమ్యూనిస్టుల ఎర్రజెండా జైత్రయాత్రదళం నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేట ద్వారా నిన్న ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించింది.

జైత్రయాత్రకు నాయకత్వంవహిస్తున్న బీహార్ విద్యార్థి సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ రామబాబుకుమార్ అరుణపతాకాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ యస్. వెంకటయ్యకు అందచేశారు.

మదురైలో 1951లో జరిగిన మూడవ మహాసభ గౌరవార్థం తెచ్చిన మరో ఎర్రజెండానుకూడా మదుర జిల్లా విద్యార్థి సమాఖ్య నాయకులు శ్రీ చెల్లప్ప జిల్లా యువజన సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ కె వి. రమణయ్యకు అందించారు

జైత్రయాత్రకు స్వాగతం చెప్పేందుకు సూళ్ళూరుపేట శివార్లలో ఉదయంనుండి వేచివున్న అనేకమంది ప్రజలహర్షధ్వానాలు, మేళతాళాల మధ్య జైత్రయాత్ర పతాకాలను స్వీకరించిన అనంతరం రూపాయినోట్లు పూలతో కట్టిన దండలను వేశారు

తర్వాత సూళ్ళూరుపేట ప్రధాన వీధులలో ఊరేగింపుగా జైత్రయాత్రపతాకాన్ని తీసుకువెళ్ళారు ప్రదర్శన అగ్రభాగాన శ్రీయుతులు కె వి. రమణయ్య, పముజుల దశరధరామయ్యలు మోటార్ సైకిళ్ళపై పైలెట్లుగా ముందుకు వెళారు

ఈ జైత్రయాత్ర పతాకంవెంట మద్రాసు నుండి తమిళనాడు ఎ. ఐ టి యు సి కార్యదర్శి శ్రీ ఎ శ్రీనివాసన్ తమిళనాడు ఎ ఐ ఎస్ యఫ్ ఉపాధ్యక్షులు శ్రీ కె మాణిక్యం తమిళనాడు ఎ ఐ యస్. యఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్ వి కృష్ణన్ వచ్చారు

అరుణపతాకానికి నెల్లూరుజిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య, శ్రీ కోదండరామిరెడ్డి, వెంకట్రామిరెడ్డిలు స్వాగతం చెప్పారు.

కన్యాకుమారినుండి బయలుదేరిన యీ జైత్రయాత్ర కేరళ, తమిళనాడులలో పర్యటించింది.

గూడూరులో స్వాగతం

తర్వాత సూళ్ళూరుపేట నుండి జైత్రయాత్ర గూడూరుకు చేరుకోగా శ్రీ పి వి. సుబ్బయ్య స్వాగతం చెప్పారు పతాకాన్ని యువజన నాయకులు శ్రీ పి హెచ్ రమణయ్యకు అందించారు ఎర్రజెండాకు గూడూరు శివార్లలోనే రూపాయినోట్ల దండలు వేసి తప్పెట్లతో స్వాగతం చెప్పారు.

గూడూరు వీధులు, కార్మిక పేటలలో ఎర్రజెండాను ఊరేగించారు.

నెల్లూరులో స్వాగతం

గూడూరు నుండి బయలుదేరిన దళం రాత్రి 7-30 గంటలకు నెల్లూరులో ప్రవేశించగానే పూలమాలలతో స్వాగతం చెప్పారు

బ్యాండ్ వాయిద్యాలతో తీసుకువెళుతున్న అరుణ పతాకకు మద్రాసు బస్‌స్టాండ్‌వద్ద రెడ్‌షర్ట్ వాలంటీర్లు శాల్యూట్ చేసి స్వాగతం చెప్పారు

అరుణ పతాకాన్ని బ్యాండ్ వాయిద్యాలతో ప్రదర్శనగా తీసుకువెళ్ళారు అరుణ పతాకం వెనుక వాలంటీర్లు నడిచారు ఆ తర్వాత మద్రాసునుండి వస్తున్న యువజన, విద్యార్థి నాయకులు ఆ తర్వాత శ్రీయుతులు పి. రామకోటయ్య, పద్మనాభయ్య, వి. వి. [illegible] తదితరులు నడిచారు

జైత్రయాత్ర పతాకం ఇక్కడకు రావటం ఆలస్యమైనప్పటికీ ప్రదర్శన చాలా ఉత్సాహంగా జరిగింది అనేక మంది ప్రజలు పాల్గొన్నారు.

పెద్ద బజారు, కంతపేట, ట్రంకురోడ్డుల మీదుగా ప్రదర్శన సాగింది.

పతాకానికి పట్టణ మహిళా సంఘం హోటల్ వర్కర్సు యూనియన్, తదితరుల తరపున రూపాయినోట్ల మాలలు వేశారు.

ప్రదర్శన అనంతరం ఎ. సి విగ్రహం వద్ద జరిగిన బహిరంగసభకు శ్రీ వెంకటయ్య అధ్యక్షత వహించారు.

ఈ దళానికి నాయకత్వం వహించిన శ్రీ రామబాబుకుమార్ మాట్లాడుతూ మహాసభ ప్రాధాన్యతను తమ దళం పర్యటన విశేషాలను తెలిపారు దళంలోవున్న శ్రీ వెంకట కృష్ణన్, శ్రీ పి. రామకోటయ్యలు కూడా ప్రసంగించారు.

10 వ మహాసభకు ప్రత్యేక రైళ్ళ ఏర్పాటు

విజయవాడ, జనవరి 23

భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ విజయవాడలో జరుగుతున్న సందర్భంలో ఫిబ్రవరి 2 వ తేదీ జరిగే బహిరంగసభ, ప్రదర్శనలకు లక్షలాది ప్రజలు హాజరవుతున్న దృష్ట్యా దక్షిణమధ్య రైల్వే అధికారులు ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నారు

ఈ ప్రత్యేక రైళ్ళేగాక కొన్ని రైళ్ళకు అదనపు బోగీలను తగిలిస్తారు.

ఫిబ్రవరి ఒకటవతేదీ రాత్రి వివిధ ప్రాంతాల నుండి యీ ప్రత్యేక రైళ్ళు బయలుదేరుతాయి. తిరిగి యీ ప్రత్యేక రైళ్ళు 2 వ తేదీరాత్రి 3 వ తేదీ ఉదయం విజయవాడ నుండి ఆయా ప్రాంతాలకు ప్రజలను తీసుకువెళతాయి

ఒకటవతేదీ రాత్రి ప్రత్యేక రైళ్ళు బిట్రగుంట, రేపల్లె, గుంటూరు భీమవరం, రాజమండ్రి, కాజీపేట, భద్రాచలం, నరసరావుపేట మాచెర్ల నుండి బయలుదేరుతాయి

ఇతర వివరాలను ఆయా స్టేషన్ మాస్టర్లను అడిగి తెలుసుకోవలసి వుంటుంది.

10వ మహాసభ గౌరవార్థం కడివెండి నుండి అమరజ్యోతి

యువ కమ్యూనిస్టు పరుగు దళాలచే

విజయవాడ, జనవరి 23

తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో నేలకొరిగిన మొదటి అమరవీరుడు దొడ్డి కొమరయ్య స్మారక స్థూపంనుండి 10 వ మహాసభ గౌరవార్థం యువ కమ్యూనిస్టుదళాలు అమరజ్యోతిని ఇక్కడకు తీసుకువస్తాయి

వరంగల్‌జిల్లా, జనగామ తాలూకాలోని కడివెండి గ్రామంలోని కొమరయ్య స్మారక స్థూపంనుండి 25 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు అమరజ్యోతి బయలుదేరి విజయవాడలోని భవానీసేన్‌నగర్‌కు మహాసభ ప్రారంభమయ్యేనాటికి (27వ తేదీ 4 గంటలకు, చేరుకుంటుంది

యువ కమ్యూనిస్టులదళాలు పరుగులమీద యీజ్యోతిని తీసుకువస్తాయి.

కడివెండినుండి మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరే అమరజ్యోతి కార్యక్రమం యీ క్రింది విధంగా వుంటుంది

కడివెండి	మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభం
సూర్యాపేట	రాత్రి 9 గంటలకు ప్రారంభం
కోదాడ	తెల్లవారుఝాము 2 గంటలకు ప్రారంభం
జగ్గయ్యపేట	తెల్లవారుఝాము 5 గంటలకు ప్రారంభం
నందిగామ	ఉదయం 8 గంటలకు ప్రారంభం
కంచికచర్ల	ఉదయం 10 గంటలకు ప్రారంభం
ఇబ్రహీంపట్నం	ఉదయం 12 గంటలకు ప్రారంభం
భవానీసేన్‌నగర్	సాయంత్రం 4 గంటలకు చేరిక

అరాచక ఉద్యమాల్లో విదేశీ శక్తుల హస్తం

"లింక్" పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 23

దేశంలో ప్రారంభించిన ఉద్యమాలపట్ల కొన్ని విదేశీ శక్తులు అత్యంత ఆసక్తిని కనబరుస్తున్నాయని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు "లింక్" వారపత్రికకు యిచ్చిన యింటర్వ్యూలో తెలియచేశారు.

ప్రభుత్వం అనుసరిస్తున్న అంతరంగిక, విదేశీ విధానాలకు పూర్తిగా విరుద్ధంగా వున్నవారు ఈ ఉద్యమాలు ప్రారంభించారని కొన్ని ప్రత్యేకమైన అభిప్రాయాలు కలిగి వున్నవారిని ఎన్నుకొని విమర్శ చేస్తున్నారని ఆమె అన్నారు

గుత్తసంస్థల అదుపుకు సంబంధించిన ప్రకటనలను ఖచ్చితంగా అమలుపెడతామని వారికి నమ్మకం కలిగినచో ఈ విధంగా పూర్తి వ్యతిరేకతతో ప్రవర్తించేవారు కాదని, గుత్త సంస్థలపై అదుపుకు తొలిసారిగా తీవ్రచర్యలు తీసుకొని తీరుతామని తేలిపోయినతరువాత మధ్యవిధానాలను సాధారణంగా తిరస్కరించే విదేశీశక్తుల మద్దతుతో మాకు వ్యతిరేకంగా అవాంఛనీయమైన సంఘటన ఏర్పడిందని ఆమె అన్నారు.

దీనిపై ప్రజలు యిచ్చిన తీర్పు వివేకవంతమైనది ఈ సమ్మరణ పోరాటం జరుపుతున్న ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక, అరాచక, విధ్వంసక శక్తుల మాటలను ప్రజలు లక్ష్య పెట్టలేదని ఆమె అన్నారు.

మనదేశంలో యిటువంటి శక్తుల లక్షణాలేమిటని ప్రశ్నించగా భారతదేశంలో వాటికి అనేపాటి అని కొన్ని రాజకీయ పార్టీలు, కొన్ని వ్యాపార సంస్థలుగా వున్నాయని యింకా జర్మనీలో హిట్లర్‌ను బలపరిచినటువంటి వర్గాలు కొన్ని వున్నాయని, అయితే వీరందరూ ధనవంతులు కాదని ప్రధాని అన్నారు.

ఆర్. ఎస్. ఎస్ నాయకులు ఎవరైనా .

(మిగతా 2 వ పేజీలో)

సూపర్ డీలక్స్ ఛార్జీల తగ్గింపు

హైదరాబాద్, జనవరి 23

అన్ని రూటలలో సూపర్ డీలక్స్ బస్సు ఛార్జీలను కిలోమీటరుకు ప్రస్తుతమున్న 9 పైసలనుండి 8 పైసలకు తగ్గించాలని ఎ. పి. ఎస్. ఆర్ టి సి నిర్ణయించింది

ఈ విషయాన్ని కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ పి. నరసింగరావు ప్రకటించారు. తగ్గింపురేట్లు ఫిబ్రవరి ఒకటవ తేదీనుండి అమలులోకి వస్తాయి. ప్రజలనుండి వచ్చిన పలు సూచనల దృష్ట్యా ఈ నిర్ణయం చేశామని ఆయన అన్నారు.

వెస్టిండీస్ 3 వికెట్లకు 309 పరుగులు

బొంబాయి, జనవరి 23

భారత-వెస్టిండీస్‌మధ్య ఇక్కడ ప్రారంభమైన ఆఖరి క్రికెట్ టెస్టు మొదటి ఆట ముగిసే సమయానికి టాస్ గెలిచిన వెస్టిండీస్ జట్టు 3 వికెట్లు నష్టపోయి 309 పరుగులు చేసింది. ఫ్రెడరిక్స్ 104 పరుగులు, గ్రీనిడ్జ్ 34 పరుగులు చేశారు.

ఫ్రెడరిక్స్ 104 పరుగులు గ్రీనిడ్జ్ 32 పరుగులు కాళీచరణ్ 98 పరుగులు చేసి ఔటయ్యారు.

వేది 1 వికెట్, గావ్రి 2 వికెట్లు తీసుకొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు అతివాద, ప్రజాతంత్రశక్తుల ఐక్యత

విజయవాడ పత్రికాగోష్ఠిలో శ్రీ రాజేశ్వరరావు ఉద్ఘాటన

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జనవరి 23

అభివృద్ధి నిరోధకశక్తుల కుట్రలను ఓడించి, మన దేశాన్ని సర్వతోముఖ ప్రజాస్వామ్యం, సోషలిజం దిశగా తీసుకెళ్ళడానికి వామపక్ష-ప్రజాతంత్ర శక్తుల ఐక్యత తక్షణావశ్యకమని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు నేడిక్కడ స్పష్టీకరించారు.

జనవరి 27న ఇక్కడ ప్రారంభం కానున్న భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభను పురస్కరించుకొని శ్రీ రాజేశ్వరరావు నేటి మధ్యాహ్నం ఇక్కడ పత్రికా గోష్ఠి నిర్వహించారు. జాతీయ సమితి కార్యదర్శులు శ్రీయుతులు శ్రీ ఎన్. కె కృష్ణన్, ఎన్ రాజశేఖరరెడ్డి, ఆహ్వాన సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, శ్రీ దాసరి నాగభూషణరావు కోశాధికారి శ్రీ వై. వి. కృష్ణారావు, రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ కె ఎల్. మహేంద్ర కూడా ఈపత్రికాగోష్ఠికి హాజరైనారు.

భారత కమ్యూనిస్టు పార్టీ 10 వ మహాసభ ప్రాముఖ్యతను వివరిస్తూ శ్రీ రాజేశ్వరరావు ఇలా అన్నారు:

జాతీయ, అంతర్జాతీయ రంగంలో అతి ముఖ్యమైన పరిణామాలు సంభవిస్తున్నాయి. ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ తీవ్ర సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్నది 90 శాతం ప్రజలు వేతనాలపై ఆధారపడి జీవించే అమెరికాలో నిరుద్యోగం, రిట్రెంచిమెంటు హెచ్చి [illegible] అవస్థపడే స్థితి వచ్చింది.

ఇటువంటి ఆర్థిక వ్యవస్థ పతనావస్థలో వుంది. దానికి రక్తం ఎక్కించడానికి ఇతర పెట్టుబడిదారీ దేశాలు యత్నిస్తున్నాయి

సామ్రాజ్యవాద చీడ ఈ భూమిపైనుండి తుడిచిపెట్టుకపోయి ప్రపంచం ప్రజాస్వామ్యం, సోషలిజం దిశగా పురోగమించే కాలం ఇంకెంతో దూరంలేదు.

రెండవ వైపున వర్ధమాన దేశాలు తమ ఎగుమతి సరుకులకు సరసమైన ధర కావాలని దృఢంగా నిలబడుతున్నాయి

ఈ పరిస్థితుల్లో అమెరికన్ సామ్రాజ్యవాదం ఇతర దేశాల్లో తమకు అనుకూలంలేని ప్రభుత్వాలను కూలద్రోయడానికి తమకు హక్కు వున్నట్లు ప్రకటించుకుంటున్నది.

అరబ్ నూనె గనులను ఆక్రమిస్తామని కిసింగర్ బాహాటంగా ప్రకటిస్తున్నాడు

మన దేశంకూడా అటువంటి పరిస్థితిని ఎదుర్కోవచ్చు అరబ్ దేశాలను, భారత దేశాన్ని బెదిరించడానికి అమెరికన్లు కొత్తగా నావికా బలగాన్ని దించారు

మరోవైపు సోషలిస్టు దేశాలు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదలకు తావులేకుండా శీఘ్రగతిని పురోగమిస్తున్నాయి

స్వాతంత్ర్యానికి ప్రమాదం

మనదేశ స్వాతంత్ర్యంకూడా ప్రమాదంలో పడింది అమెరికన్ సామ్రాజ్యవాదులు అన్ని దేశాలలోను విచ్ఛిన్నకర ఆందోళనలకు మద్దతునిస్తున్నారు ఇక్కడ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమానికి మద్దతు ఇస్తున్నారు అభివృద్ధి నిరోధక, ఫాసిస్టుశక్తుల కుట్రల వల్ల ప్రజాస్వామ్యం, దేశ సమగ్రత కూడా ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి ఈ అభివృద్ధి నిరోధకశక్తులు దేశాన్ని చిన్నాభిన్నం చేయదలచుకున్నపుడు ప్రగతిశీల శక్తులందరినీ ఎదుర్కొని చిత్తుగా ఓడించాలి

బీహార్‌లో కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెస్ ఇతర ప్రగతి శక్తుల ఎదురుదెబ్బవల్ల ఓటమి పొందిన జయప్రకాశ్‌నారాయణ్ ఇప్పుడు తన విచ్ఛిన్నకర ఉద్యమాన్ని ఇతర రాష్ట్రాలకు కూడా వ్యాపింపచేయ యత్నిస్తున్నారు

ప్రగతిశీలశక్తులు ఏకమైతే ఇతర చోట్ల కూడా ఆ ప్రతిఘాత ఉద్యమాన్ని ఓడించవచ్చు

రెండే ప్రత్యామ్నాయాలు

ఈ క్లిష్టపరిస్థితుల్లో ప్రజలముందున్నవి రెండే ప్రత్యామ్నాయాలు - ఒకటి: జయప్రకాశ్ నారాయణ్ చూపించే ఫాసిస్టుతంత్రం. రెండు: కమ్యూనిస్టుపార్టీ చూపించే వామపక్ష ప్రజాతంత్ర ఐక్యత, ఇక మార్క్సిస్టులు చెబుతున్నట్లు వామపక్ష ఐక్యత అనే మూడో మార్గంలేదు

మార్క్సిస్టులు నమ్ముకున్న సోషలిస్టు పార్టీ అభివృద్ధి నిరోధకుల్లో కలిసిపోయింది. జయప్రకాశ్ ఉద్యమంలో ఒకకాలు బయట ఒక కాలు పెట్టి నడుస్తున్న మార్క్సిస్టుపార్టీ తమ ఆత్మహత్యా సదృశ మార్గాన్ని విడనాడి, ఆ కాలును వెనక్కి తీసుకోకపోతే సోషలిస్టుపార్టీకి పట్టిన గతే పడుతుంది.

నిరాశా, నిస్పృహల నుండి అభివృద్ధి నిరోధకులతో చేతులు కలిపి ఆత్మహత్యా సదృశ మార్గాన్ని విసర్జించవలసిందిగా నేను మార్క్సిస్టుపార్టీ నాయకులకు, కార్యకర్తలకు, సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను మన దేశానికి, ప్రజలకు ఎదురైన ప్రమాదాన్ని నివారించేందుకు కమ్యూనిస్టుపార్టీతో ఐక్యం కావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అభివృద్ధి నిరోధకుల్ని ఓడించి, మన దేశాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి కమ్యూనిస్టుపార్టీతో సహకరించవలసిందిగా ఇతర వామపక్ష, ప్రజాతంత్ర పార్టీలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను

వామపక్ష, ప్రజాతంత్ర ఐక్యతే నేటి తక్షణావశ్యకత

కమ్యూనిస్టుపార్టీ ఐక్యత

పోరాటాలలో రాటుదేలిన కమ్యూనిస్టు పార్టీ సైద్ధాంతికంగా, రాజకీయంగా స్థిరమైన ఐక్యతతో వుంది ఈ మహాసభ ప్రాధాన్యతల్లో ఇది ఒకటి

దేశ ప్రజాతంత్ర వ్యవస్థ, ఐక్యత, సమగ్రత, అభివృద్ధి నిరోధకుల చేతుల్లో స్థిరంగా వుండజాలదు

దేశ ప్రగతిశీల విధానాలైన శాంతి, సామ్రాజ్యవాద వ్యతిరేకత, సోవియట్ యూనియన్ ఇతర సోషలిస్టు దేశాలతో మైత్రి [illegible]

శ్రీ జయప్రకాశ్ ఉద్యమాన్ని కమ్యూనిస్టుపార్టీ అమూలాగ్రం ప్రతిఘటించడానికి ఇదే కారణం శ్రీ జయప్రకాశ్ ఉద్యమం వల్ల దేశానికి ఏర్పడ్డప్రమాదాన్ని కాంగ్రెస్ నాయకత్వం కూడా గుర్తించింది. దాన్ని వ్యతిరేకించవలసిందిగా పిలుపు ఇవ్వడం సంతోషకరం. కాంగ్రెస్‌లోని ప్రగతిశీలురు కాంగ్రెస్ వెనుకవున్న ప్రజాబాహుళ్యం

(మిగతా 5 వ పేజీలో)

కాంగ్రెసుపార్టీని చీల్చుతున్న దెవరు?

విజయవాడ జనవరి 23

కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెసును చీలుస్తున్నదన్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆరోపణను భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి కార్యదర్శి శ్రీ ఎన్. కె. కృష్ణన్ నేడిక్కడ త్రోసిపుచ్చారు.

పత్రికాగోష్ఠిలో ఆయన పాల్గొంటూ ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ యిలా అన్నారు :

అసలు కాంగ్రెసును చీలుస్తున్నది శ్రీ జయప్రకాశ్ నారాయణేనని ఆయన అన్నారు.

కాంగ్రెసు పార్టీలో వేరుగుండి పని చేయవలసిందిగా శ్రీ చంద్రశేఖర్ తదితరులకు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ యిచ్చిన సలహాను శ్రీ కృష్ణన్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

శ్రీ రాజేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెసులోని ప్రగతిశీలశక్తులతో కమ్యూనిస్టు పార్టీకి గల సంబంధాలను ఎవరూ తెగగొట్టలేరని అన్నారు

కాంగ్రెస్ పార్టీని చీల్చడం తమ ఉద్దేశ్యంకాదని, కాంగ్రెస్‌ను మొత్తంగా శ్రీ చంద్రశేఖర్ లాంటి [illegible] మార్గావలంబిన వారితోసహా ప్రగతిశీల మార్గంపైపు తీసుకెళ్ళడమే తమఉద్దేశ్యమన్నారు.

వామపక్ష ప్రజాతంత్ర ఐక్యత అనేది ఏదో అగ్ర నాయకత్వ స్థాయిలో జరిగేది కాదని, అది క్రింది స్థాయి నుండి విధానాలపై ఐక్య కార్యాచరణ ద్వారా సాధించవలసినదని ఆయన వివరించారు.

భారత - సోవియట్ శాస్త్రీయ సహకారంలో నూతన దశ

1975 - 80 పథకాన్ని వివరిస్తూ ఎ ఫెమెవ్ వివరణ

మాస్కో, జనవరి 23

1975-80 సంవత్సరాలకు భారత్ సోవియట్‌లు ఒక దీర్ఘకాలిక కార్యక్రమాన్ని రూపొందించాయనీ దీనివల్ల ఈ రంగంలో సహకారస్థాయి నూతన దశకు చేరుకొంటుందని ఎ పి యన్ వార్తా సంస్థకు యిచ్చిన యింటర్వ్యూలో శాస్త్ర సాంకేతిక వ్యవహారాల కమిటీ ప్రథమ డిప్యూటీ ఛైర్మన్ యుట్ ఎ ఫెమెవ్ వెల్లడించారు.

ఈ రంగంలో సోవియట్ భారత్‌లు జరిపే సంయుక్త పరిశోధనవల్ల ఉభయ దేశాలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు.

రసాయనిక ఉత్పత్తులు, ద్రవయింధన బొగ్గునుండి కృత్రిమ గ్యాస్ ఉత్పత్తికి సంబంధించిన పరిశోధనలు తేలికపాటి పరిశ్రమలో రంగులు, [illegible] మామూలు దారాలు, కృత్రిమ దారాలు రంగువేయటం వ్యవసాయ, జలవిద్యుత్ అభివృద్ధిలో ఒక నదినుండి మరోనదికి నీటి పంపకానికి సంబంధించిన పథకాలు వుంటాయని సహకార కార్యక్రమంలోని కొన్ని వివరాలు తెలిపారు.



భారత రిపబ్లిక్ రజతోత్సవాల సందర్భంగా తపాలాశాఖవారు విడుదల చేస్తున్న ప్రత్యేక తపాలబిళ్ళ నమూనా.

రేపే విడుదల!
ఉదయం ఆటతో!
ఎం.జి.ఆర్ - జయలలిత ద్విపాత్రాభినయంతో లక్ష్మి, ఛాయ నటించిన—
నిడమర్తి సత్యం సమర్పించు
రంగేలి రాణి
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత వసంతకుమార్
దర్శకత్వం పి. నీలకంఠం
ఆంధ్ర కలర్ ఫిల్మ్స్



'ఇటీవల కాలంలో ఇంత మ్యూజికల్ హిట్ చిత్రం రాలేదు!'
ఏ నోట విన్నా ఇదే మాట!
చూసిన వాళ్ళే మళ్ళీ మళ్ళీ చూస్తున్న సరికొత్త తరహా వర్ణచిత్రం!
తప్పక చూడండి!
కౌముది పిక్చర్స్
రామయ్య తండ్రి
నిర్మాత యం.యస్.రెడ్డి
దర్శకత్వం బి.వి.ప్రసాద్
సంగీతం సత్యం
ఆంధ్ర సీడెడ్ విజయా పిక్చర్స్
[illegible]
మైసూర్ సుధా చిత్ర

విశాలాంధ్ర
1975 జనవరి 24 శుక్రవారం

ఆహారనిల్వల విడుదల సమస్య

పెద్ద భూస్వాములు తమ వద్ద దాచిన ఆహార నిల్వలను విడుదల చేయకపోతే వారిపై చర్య తీసుకొనడానికి ప్రభుత్వం వెనుకాడబోదని, వారివద్ద నిల్వలను బహిరంగ విపణికి తరలించగలదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మరోకసారి తమ కృష్ణాజిల్లా పర్యటన సందర్భంలో హెచ్చరించారు.

మార్కెట్లో బియ్యంధర రోజురోజుకు పెరుగుతూంది. సామాన్య ప్రజానీకం బియ్యం కొనలేక కటకటలాడుతున్నారు కిలో బియ్యంకోసం 100 గంటలు క్యూలో నిలబడిన దారుణోదంతం ఇటీవల విజయవాడలో జరిగింది

రాష్ట్రంలో ఈ ఏడాది పంటలు బాగా పండినప్పటికీ అపారంగా ఆహార ధాన్యాలు నిల్వ ఉన్నప్పటికీ ప్రజలు బియ్యంకోసం యింత కటకటలాడవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయంటే అందుకు ప్రభుత్వ చేతకానితనంతప్ప వేరు కారణం ఏమీలేదు

ఎన్ని తరబడి కాంగ్రెస్ పాలకులు భూస్వాములకు, మధ్య దళారీలకు అధిక ధరల రుచి అధిక లాభాల రుచి చూపించారు వారు యిప్పుడు ఆ రుచి వదలబోమని అంటున్నారు ఈ అధిక ధరలవలన నూటికి 90 మందిగా ఉన్న సామాన్య రైతాంగానికి ఏమీ లాభించలేదన్న విషయం అందరికీ తెలిసిందే అటు ఉత్పత్తిదారులలో అత్యధిక భాగానికి ఇటు వినియోగదారులందరికీ హానికరమైన విధానాలను ఇన్నాళ్ళు పెంచిపోషించిన ప్రభుత్వమే నేటి పరిస్థితికి, నేటి విషమ పరిస్థితికి బాధ్యత వహించవలసి వుంటుంది.

ప్రజలలో తీవ్ర అసంతృప్తి వ్యాపించుతోంది. ఈ అసంతృప్తిని వినియోగించుకొని ప్రభుత్వాన్ని మరింత వెనక్కుకొట్టి తమకు [illegible] చేసుకోడానికి స్వార్ధపర వర్గాలు, వారి పత్రికలు రకరకాల కుట్రలు పన్నుతున్నారు విప్లవ వాగాడంబరంతో జయప్రకాశ్ నారాయణ సంపూర్ణ విప్లవం పేరుతో ప్రజలను రెచ్చగొట్టడానికి తయారవుతున్నారు. వీరికి మద్దతు యిస్తున్నది ఎవరో ముఖ్యమంత్రికి తెలియని విషయం కాదు

స్వార్ధపరవర్గాలకు రాయితీలు యిస్తే, వారిని బుజ్జగిస్తే లేదా కేవలం మాటలతో హెచ్చరిస్తే వారు సాధు పుంగవులుగా ప్రవర్తిస్తారనుకోవడం కల.

అందుచేత ప్రభుత్వం ఆహారధాన్యాల టోకువ్యాపారం స్వాధీనపరుచుకొని, వృద్ధి క్రమానుగతంగా లెవీ విధించి పెద్ద భూస్వాముల వద్దనున్న పెద్ద పెద్ద నిల్వలను వశపరచుకోవాలి ప్రజలకు ఆహారధాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువుల పంపిణీ బాధ్యత ప్రభుత్వమే వహించాలి. ఇది చేయకుండా ఎన్ని కబురు చెప్పినా ఏమీ లాభం లేదు.

పశ్చిమ బెంగాల్ లో

కాంగ్రెసుపార్టీతో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు ప్రసక్తిలేదు

కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటనపై భూపేష్‌గుప్తా వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 22

పశ్చిమబెంగాల్‌లో కాంగ్రెస్‌పార్టీతోకలిసి మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుచేయాలన్న ఆసక్తి తమ పార్టీకి ఏమాత్రంలేదని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గ సభ్యులు శ్రీ భూపేష్ గుప్తా నేడు స్పష్టంచేశారు

పశ్చిమబెంగాల్‌లో మిశ్రమమంత్రివర్గం ఏర్పాటును కమ్యూనిస్టుపార్టీ కోరదల్చుకుంటే అయితే అందుకు తాము వ్యతిరేకమని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి కె బారువా ఇటీవల కలకత్తాలో చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ భూపేష్‌గుప్తా పైవిధంగా తెలిపారు పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం వున్న కాంగ్రెస్ ప్రభుత్వస్థానే వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యతా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయటానికి పార్టీ కృషి చేయగలదని ఇటీవల జరిగిన రాష్ట్ర కమ్యూనిస్టు సమితి మహాసభ ఆమోదించిన రాజకీయ తీర్మానం స్పష్టంచేసిందని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు

బహిరంగ ప్రకటనలు చేయడంలో ఎప్పుడూ జాగ్రత్తగా వుండే శ్రీ బారువా ఈ విషయంలో పూర్తిగా పొరపడ్డారని శ్రీ గుప్తా అన్నారు

పశ్చిమబెంగాల్‌లో ప్రస్తుతం వున్న ప్రభుత్వ వైఫల్యాలను రాజకీయ తీర్మానం స్పష్టంగా పేర్కొన్నదని చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన క్రింద రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కనుగొనడం సాధ్యంకాదని కూడా రాజకీయ తీర్మానం పేర్కొన్నది

కాంగ్రెసు పాలనకు ప్రత్యామ్నాయం వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ప్రభుత్వమే నని కమ్యూనిస్టుపార్టీ భావిస్తున్నది కాంగ్రెసులోని ప్రగతిశీల శక్తులతో సహా ఏర్పడే యీ ప్రభుత్వానికి విస్తృత ప్రజా పీఠం ఏర్పాటు సహకారం వుండాలని కూడా తమ పార్టీ భావిస్తున్నదని అన్నారు రాష్ట్రంలో రాజకీయ పార్టీల పొందికలో అటువంటి మార్పుకు కృషిచేయాలని తమ పార్టీ నిర్ణయించింది. మిశ్రమ ప్రభుత్వాన్ని తాము కోరడంలేదని అన్నారు.

మితవాద అభివృద్ధినిరోధక శక్తులు, వామపక్ష అవకాశవాద శక్తులు కుమ్మక్కు అవుతున్నాయి ఇటువంటి పరిస్థితులలో కూడా వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యతకై తమపార్టీ చేసిన ప్రతిపాదనను సరిగా అర్థం చేసుకోకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు బృహత్ పథకాలు

షిండే సూచన

కరైకుడి, జనవరి 22

వరదలు, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు కేంద్రం దీర్ఘకాలికపథకాలను రూపొందించటానికివీలుగా బృహత్పథకాలను తయారుచేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర వ్యవసాయ శాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ పి షిండే నేడు సూచించారు.

గత రెండు రోజులలో అనావృష్టిగురించి ప్రాంతాలలో పర్యటించిన తరువాత విలేకరులతో నేడు ఆయన మాట్లాడుతూ పైవిధంగా చెప్పారు

సమ్మె నిషేధం తొలగింపు

న్యూఢిల్లీ, జనవరి 22

రేవు కార్మికుల సమ్మె విరమణ దృష్ట్యా ప్రధాన రేవులలో సమ్మెను నిషేధిస్తూ దేశరక్షణ నిబంధనల క్రింద జారీచేసిన ఉత్తర్వును కేంద్రం ఉపసంహరించింది ప్రధాన రేవు అన్నింటిని అత్యవసర సర్వీసులుగా ప్రకటిస్తూ జారీచేసిన ఉత్తర్వులను కూడా ఉపసంహరించింది.

భారత కమ్యూనిస్టుపార్టీ 10వ మహాసభకు

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ సౌహార్ద ప్రతినిధివర్గాలు

1. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ఏర్పాటును 1898 మార్చిలో జరిగిన రష్యన్ సోషల్-డెమొక్రటిక్ లేబర్ పార్టీ ప్రథమ మహాసభ ప్రకటించింది అయితే యీ పార్టీ 1903 జూలై-ఆగస్టులో ఆర్. యస్ డి యల్ పి రెండవ మహాసభ నాటికి రూపం సంతరించుకుంది

1973 జనవరి 1 వ తేదీ నాటికి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 14 821,031 సభ్యత్వం కలిగి వుంది

పార్టీ సభ్యత్వంలో 40 7 శాతం కార్మికులు, 14 7 శాతం సమిష్టి క్షేత్ర కార్మికులు, 44 6 శాతం కార్యాలయ సిబ్బంది యితరులు వున్నారు.

పార్టీ పత్రికలు

1912 మే 5వ లెనిన్ స్థాపించిన పార్టీ కేంద్రపత్రిక ప్రావ్దా నేటి సర్క్యులేషన్ 98 లక్షలు మరో కేంద్ర పత్రిక సోవియట్ స్కాయారోస్సియా 1956లో స్థాపించబడింది దీని సర్క్యులేషన్ 30 లక్షలు 1918 లో స్థాపించబడిన కేంద్ర పత్రిక సెల్స్కాయాజిజిన్ సర్క్యులేషన్ 68 లక్షలు 1963 లో స్థాపించిన పార్టీ కేంద్ర పత్రిక సోషలిస్టు ఇండస్ట్రియా సర్క్యులేషన్ 7 లక్షలు వారానికి మూడు సార్లు ప్రచురింపబడే సోవియట్ స్కాయా కల్చురా అనే పార్టీ కేంద్ర పత్రిక ఒకటుంది [illegible] లక్షల సర్క్యులేషన్‌గల కేంద్ర వార పత్రిక ఎకనామిచెస్కాయా గజేటా వుంది 1924 లో స్థాపించిన "కమ్యూనిస్టు" అనే కేంద్ర పత్రిక సర్క్యులేషన్ 803 000 1000000 సర్క్యులేషన్‌గల పార్టీ జీవ నయా పత్రిక 1919 లో స్థాపించబడింది 1957 లో స్థాపించిన పొలిటిచెస్కాయా సమూబ్రజోవానియా సర్క్యులేషన్ 17 లక్షలు 1943 లో స్థాపించిన ఎజిటేటర్ అనే పత్రిక సర్క్యులేషన్ 12 లక్షలు

ఇవన్నీ పార్టీ కేంద్రపత్రికలు ఇవికాక ప్రతి రిపబ్లిక్ లో రష్యన్ భాషలోనూ, ప్రాంతీయ భాషల్లోనూ దినపత్రికలు, వార తదితర పత్రికలున్నాయి

2. హంగేరియన్ సోషలిస్టు వర్కర్స్‌పార్టీ

ఈ పార్టీ 1918 నవంబరు 24 న స్థాపించబడింది 1973 ప్రారంభంలో దీని సభ్యత్వం 7 50 000

సభ్యత్వంలో 58 3 శాతం కార్మికులు, 14 2 శాతం రైతులు, 27 5 శాతం యితరవృత్తులవారు, ఆఫీసు వర్కర్లు వున్నారు.

పార్టీ పత్రికలు

1924 లో పార్టీ కేంద్ర దినపత్రిక "నెప్సాబాడ్‌సగ్" స్థాపించబడింది దీని సర్క్యులేషన్ 760000, ఆదివారంసంచిక సర్క్యులేషన్ 850000 ఎస్తిహిర్లాప్ అనే దినపత్రికను 1956 లో బుడాపెస్టు సిటీ కమిటీ స్థాపించింది దీని సర్క్యులేషన్ 207000 పార్టెలెట్ అనే మాసపత్రిక 1956 లో స్థాపించారు. దీని సర్క్యులేషన్ 96000

ఇవికాక స్థానిక, ప్రాంతీయపార్టీ శాఖలు 19 వ పత్రికలు ప్రచురిస్తున్నాయి. వీని మొత్తం సర్క్యులేషన్ 780000

గణనీయమైన శక్తిగా భారత్-సోవియట్ మైత్రి

శ్రీ వై.బి. చావన్ ఉద్ఘాటన

మాస్కో, జనవరి 23

ఆసియాలోనూ, మిగిలిన ప్రపంచంలో కూడా శాంతి, సుస్థిరత నెలకొనడానికి భారత్-సోవియట్ మైత్రి గణనీయమైన శక్తిగా నిలుస్తుందని, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ వై బి చావన్ అన్నారు

ఇక్కడ న్యూటైమ్స్ వీక్లీ"కి యిచ్చిన యింటర్వ్యూలో ఆయన నేడు మాట్లాడుతూ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి లియొనిడ్ బ్రెజ్నేవ్ భారత్ పర్యటన భారత్-సోవియట్ సంబంధాలలో మరువరాని ఘటన అన్నారు

బ్రెజ్నేవ్, ఇందిరాగాంధీల మధ్య జరిగిన చర్చలు భారత్-సోవియట్ మైత్రిని మరింత దృఢతరం చేశాయని, అన్ని రంగాల్లో సహకారం నూతన స్థాయికి చేరిందని అన్నారని టాస్ ప్రకటించింది

పొరుగు దేశాలతో స్నేహ, సహకారాలపై తమదేశ విధానాన్ని ప్రస్తావిస్తూ బంగ్లాదేశ్ తో తమ సంబంధాలు చాలా సన్నిహితంగానూ, సదవగాహన కలిగి వున్నాయన్నారు భారత్ శ్రీలంక, బర్మా, యితర ఆసియా దేశాలమధ్య సహకారాభివృద్ధికి అనేక ప్రధానమైన ఒప్పందాలు జరిగాయన్నారు భారత్-పాక్ దేశాలమధ్య జరిగిన సిమ్లా ఒప్పందం ఉభయదేశాలమధ్య సాధారణ సంబంధాల స్థాపనకు, ఉపఖండంలో సుస్థిర శాంతి నెలకొనడానికి పునాదియ్యిందన్నారు మరికొన్ని భారత్-పాక్ ఒప్పందాలను కూడా ఆయన పేర్కొన్నారు.

సామరస్యం శాంతి పటిష్ఠతకు సోవియట్ అనుసరిస్తున్న విధానాన్ని భారత్ ఆహ్వానిస్తున్నదని ఆయన తెలిపారు

నవ్యాంధ్ర పత్రిక లాకౌట్

హైదరాబాద్, జనవరి 23

స్థానిక తెలుగు దినపత్రిక నవ్యాంధ్ర యాజమాన్యం లాకౌట్ ప్రకటించింది. ఇందువలన దాదాపు 40 మంది సిబ్బంది నిరుద్యోగులయ్యారు

మేనేజిమెంటు బకాయిపడిన దాదాపు రు 25 వేలు చెల్లించాలని, వేజ్‌బోర్డు సిఫార్సులు అమలుపర్చాలని జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టులు ఆందోళన చేస్తున్నారు.

యాజమాన్యం బకాయిలను చెల్లించేట్లు, లాకౌట్ ఎత్తివేసే సంప్రదింపులు ప్రారంభించేటట్లు జోక్యం చేసుకోవల్సిందిగా లేబర్ కమీషనర్‌ను ఎంప్లాయీస్ యూనియన్ కోరింది.

కొద్దిపాటి భూకంపం

న్యూఢిల్లీ జనవరి 23

ఢిల్లీకి నైరుతిగా 340 కి లో మీటర్ల దూరంలో కొద్దిపాటి భూకంపం సంభవించినట్లు గత రాత్రి 10.58 నిమిషాలకు రికార్డు చేయబడింది

[illegible] జరిగినట్లు తెలియచేయబడింది.

ప్రధాని విమర్శ

(1 వ పేజీ తరువాయి)

వారు ఏమి చెప్పినా అది మాత్రం హింసాత్మక చర్యలను [illegible] ప్రధాని అన్నారు

ఆర్. ఎస్ ఎస్ హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నట్లు ప్రభుత్వం సంతృప్తిచెంది కూడా సమర్థ వంతమైన చర్యలు ఎందుకు తీసుకోవడంలేదని ప్రశ్నించగా ప్రమాదంగా గుర్తించిన తరువాత ప్రభుత్వం చర్య తీసుకుంటుందనీ, అటువంటి ప్రమాదాలను ప్రజలు గుర్తించాలిదే చర్యలు తీసుకోవడం మన వ్యవస్థలో కష్టసాధ్యమని ఆమె అన్నారు

మిశ్రా హత్యావార్తలు ప్రస్తావించగా ఈ హత్యచేసిన వ్యక్తి ఎవరు అనేది ప్రధానంకాదనీ, ద్వేషం, హింసాత్మకపూరిత వాతావరణం సృష్టించిన తరువాత అటువంటి పని ఎవరైనా చేయగలుగుతారని ఆమె అన్నారు

నేటి అస్థిరపరిస్థితి ఆందోళనపై ప్రజలకు మీ ప్రత్యేక సందేశమేమిటని ప్రశ్నించగా ప్రజలు ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి ఏమిజరుగుతున్నదో అర్థం చేసుకోవాలని, భారత్‌ను బలహీనంగా చూడదలచుకున్న వారెవరో కనుగొని వారిని త్రిప్పి కొట్టడం ఎలా ఏం చెయ్యాలో కూడా ఆలోచించాలని అన్నారు

ప్రతిపక్షపార్టీలను విమర్శిస్తూ వీటిలో చాలా పార్టీలు ప్రజాస్వామ్యాన్ని అంగీకరించే ఉద్దేశంతో లేనట్లు కనబడుతున్నదన్నారు

బ్రిటన్‌లో చాలా సమస్యలపై ప్రత్యేకంగా దేశీయ విధానాలపై రెండు పెద్ద పార్టీలు ఒకదానికొకటి తీవ్రంగా ఘర్షణ పడ్డప్పటికీ పార్లమెంటు, ప్రభుత్వ పనికి, వారి కార్యక్రమాల అమలుకు ప్రతిపక్షం అటంకపరచదని కాని భారత్‌లో భిన్నంగా వున్నదని ప్రధాని అన్నారు

కాంగ్రెస్‌పార్టీ స్వభావం

కాంగ్రెస్‌పార్టీ చాలా సడలింపుగలపార్టీ అనీ యిందులో అంతగా క్రమశిక్షణలేదనీ అయితే కారణాలు లేకుండా అందరిని బయటికి వెళ్ళగొట్టి సంకుచితమైన పార్టీగా చేయటానికి తాను వ్యతిరేకమని ప్రధాని అన్నారు

కాంగ్రెస్‌పార్టీకి చొరవలేదని దీని, కార్యక్రమాలపై విశ్వాసం కలవారు కూడా దాని ప్రచారానికి ప్రజలలోకి వెళ్ళటంలేదని, ఈ కార్యక్రమాలను ఒకవైపు మితవాద పార్టీలు చాలా తప్పుడుగా చిత్రిస్తూ గుసగుసల ప్రచారం చేస్తున్నాయని యిప్పుడు పార్టీని కదిలించడానికి కాంగ్రెస్ అధ్యక్షులు కృషిచేస్తున్నారని ఆమె అన్నారు

ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యతిరేక ఆందోళనను ప్రతిఘటించడానికి ప్రజాస్వామ్యానికి కట్టుబడి వున్న పార్టీల సమైక్యం కావాలని ఆమె అన్నారు.

శ్రీ జగన్‌మోహన్‌రెడ్డి పదవీ విరమణ

న్యూఢిల్లీ జనవరి 22

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి శ్రీ పి. జగన్‌మోహన్‌రెడ్డి నేడు పదవీ విరమణ చేశారు

సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఆయనకు వీడ్కోలు సభ ఏర్పాటు చేసింది

శ్రీ రెడ్డి గతంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించారు.

ఎ. ఐ సి. సి. పరిశీలకులు

12మంది లెజిస్లేటర్ల విజ్ఞప్తి

హైదరాబాద్ జనవరి 23

స్పీకర్ పదవికి అభ్యర్థిని ఎన్నుకునేందుకై ఈనెల 27 న ఏర్పాటు చేయబడిన కాంగ్రెస్ శాసనసభా పార్టీ సమావేశానికి పరిశీలకులుగా తమ ప్రతినిధులను పంపాలని నలుగురు మాజీమంత్రులతో పాటు 12 మంది అసమ్మతి కాంగ్రెస్ శాసన సభ్యులు కాంగ్రెస్ అధిష్టానవర్గానికి విజ్ఞప్తి చేశారు.

శాసనసభాపార్టీ నిబంధనల ప్రకారం స్పీకర్ పదవికి అభ్యర్థి ఎంపికకు ఒక అసమ్మతి ఓటు వచ్చినా అది ఏకగ్రీవం కాదు

కాబట్టి రహస్య ఓటింగ్ ద్వారా ఎన్నిక జరగాలి అని వారు విడుదలచేసినసంయుక్త ప్రకటనలో తెలియజేశారు

నిన్నటి సంయుక్త ప్రకటనలో సంతకం చేసిన కొద్దిమంది పై వత్తిడి తీసుకువస్తున్నారని వారు ఆరోపించారు, మంత్రి పదవులనే వారు ఆశిస్తున్నారనటం కేవలం నిష్ఠూరం మాత్రమే తన అసమ్మతి, నియంతృత్వ దోరణితో కూడిన విధానాను కప్పిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రి [illegible] యీ ఎత్తుగడలు అవలంబిస్తున్నారు

1952 లో కాంగ్రెసు టికెట్ లభ్యం కానందున కాంగ్రెసు అభ్యర్థికి వ్యతిరేకంగా శ్రీ వెంగళరావు పోటీచేసి ఓడిపోయిన విషయాన్ని ఆ ప్రకటనలో వారు ప్రస్తావించారు అప్పుడే ఆయనను పార్టీనుంచి బహిష్కరించబడ్డారు తిరిగి 1957 లో ఆయనకు కాంగ్రెసు టికెట్ లభ్యం కాకపోవడంతో ఇండిపెండెంటుగా నామినేషన్ దాఖలు చేశారు అయితే ఆయన సోదరునికి కాంగ్రెస్ టికెట్ లభ్యం కావడంతో తన నామినేషన్‌ను ఉపసంహరించుకోవడాన్ని కూడా వారు ప్రస్తావించారు

బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో చేరే వరకు అంటే 1967 నుండి 1969 వరకు శ్రీ వెంగళరావు కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారాన్ని చేపట్టారని కూడా ఆ ప్రకటన తెలిపింది

ఆరోపణలకు పి.వి.చౌదరి ఖండన

హైదరాబాద్ జనవరి 23

ఇటీవల జరిగిన రాయదుర్గ ఉప ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేశాననే ఆరోపణను మాజీమంత్రి శ్రీ పి. వి. చౌదరి నేడు నిరాకరించారు.

ఎ పి సి.సి అధ్యక్షుని షోకాజు నోటీసుకు సమాధానమిస్తూ అనంతపురం జిల్లాకు చెందిన యిద్దరు మంత్రులు శ్రీ పి. మన్నారాయుడు శ్రీమతి లక్ష్మీదేవిలు తన పదవుకు ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని శ్రీ చౌదరి విమర్శించారు. తనకు, యిద్దరు మంత్రులకు మధ్య ముఠా తగాదాలున్న మాట వాస్తవమేనని శ్రీ చౌదరి తెలిపారు. ఎన్నికల ప్రచారాన్ని తామే నిర్వహించి, విజయంవల్ల తామే లాభ పడాలనే అధికార వర్గం వైఖరి తనను కించ పరిచేందుకు ఉద్దేశించబడిందన్నారు

గత 15 సంవత్సరాలుగా ఎ ఐ సి సి. సభ్యునిగా వున్న తనపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే అధికారం పి. సి. సి కి లేదని శ్రీ చౌదరి పేర్కొన్నారు.

అసలు రంగు బయటపడింది

జయప్రకాశ్ చర్యలపై ఖాడిల్కర్ వ్యాఖ్య

పూనా, జనవరి 22

యోగి పుంగవునిలాగా జాతిని పునరుజ్జీవింప చేయదలచుకున్న జయ ప్రకాశ్ యిప్పుడు తన దృక్పధాన్ని మార్చుకొని ఎన్నికలు జరపాల్సిందిగా ప్రధానిని సవాల్ చేయటంతో ఆయన అసలురంగు బయట పడిందని కేంద్ర మంత్రి శ్రీ ఆర్. కె ఖాడిల్కర్ నేడు యిక్కడ పత్రికలవారికి చెప్పారు

కాంగ్రెస సభ్యులు, జయప్రకాశ్ ఉద్యమాన్ని తక్కువ అంచనా వేయరాదని, ఈ ఉద్యమంవల్ల ఎవరు ఎటువంటి అభిప్రాయాలు కలిగివున్నా దాని ఫలితాలు మాత్రం అపాయకరం, గందరగోళమని గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు

ఉన్నమాటన్నాడు

బొంబాయి జనవరి 22

ప్రకాశ్ అనేది నా పేరులో భాగమైనప్పటికీ నేను మీకు కొత్త ప్రకాశాన్ని ప్రసాదించలేక పోతున్నానని నేడు యిక్కడ శ్రీ జయప్రకాశ్‌నారాయణ బీహార్ ఉద్యమసమర్థకుల మహిళా సమావేశంలో అన్నారు

మహిళలకు పూర్తిగా కొత్త ఉద్యమాన్ని యివ్వటంలో తనకు ఎదురౌతున్న యిబ్బందులను వివరిస్తూ పోరాటానికి సంపూర్ణ విప్లవ స్వరూపం యిచ్చిన తరువాత తీరిక లేకుండా వుంటున్నాననీ పరిస్థితులు మారినపుడే కొత్తవిషయాలు చెపుతానని ఆయన అన్నారు

తనకు 'ప్రకాశ్'ను యివ్వాల్సిందిగా సాంతం చెపుతూ ప్రచురించిన మరాఠీ దినపత్రిక [illegible] శ్రీ జయ ప్రకాశ్ [illegible] ఈ మహిళా సమావేశం ముగింపులో ఆయన [illegible] కృతజ్ఞతలు తెలిపారు.

10వ మహాసభ సన్నాహాలు

విజయవాడలో రు.213 వేల వసూలు

మరో రు. 112 వేల వాగ్దానం ; ఆహ్వాన సంఘానికి లక్ష రూపాయల అందజేత

విజయవాడ, జనవరి 23

విజయవాడ పట్టణంలో కమ్యూనిస్టుపార్టీ నిధి వసూళ్ళ కార్యక్రమం ప్రోత్సాహకరంగా కొనసాగుతున్నది. రు 3 లక్షల నిధి సేకరించాలన్నది పట్టణ కమ్యూనిస్టు సమితి లక్ష్యంకాగా నిన్నటికే రు 2,13 920 వసూలుకాగా మరో రు 112 వేల వాగ్దానాలు లభించాయి

మహాసభ నిర్వహణ తన వంతు కర్తవ్యంలో ఒక భాగంగా పట్టణ కమ్యూనిస్టుసమితి ఆహ్వానసంఘానికి యీ నెల 21 న ఒక లక్షరూపాయల నిధిని అందచేసింది

ఎక్కడకు వెళ్ళినా ఆహ్వానం [illegible] పొందుతున్న పార్టీ శాఖలు, సెంట్రల్ స్క్వాడ్‌లు లక్ష్యాలకు మించిన వాగ్దానాలు పొంది యింకా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాయి

పార్టీ శాఖల కోటా రు 140 వేలు కాగా రు 150 వేల వాగ్దానాలు పొందాయి రు. 115 వేలను యిప్పటికే వసూలుచేసింది సెంట్రల్ స్క్వాడ్ కోటా రు 160 వేలు కాగా రు. 175 వేల వాగ్దానాను పొందింది యిప్పటికి రు 98 675 వసూలు చేసింది

కొన్ని పార్టీ శాఖలు, ప్రజా సంఘాలు కోటాలకు మించిన వసూళ్ళు పూర్తిచేసి నిధి సేకరణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాయి యితరపార్టీ శాఖలు,ప్రజాసంఘాలు కోటాను పూర్తిచేయటానికి కృషిచేస్తున్నాయి

3 వ వార్డు కోటా రు 20,000 కాగా, నిన్నటికి రు 22 626 వసూలుచేసింది 6, 7 వార్డుల కోటా 5 వేలుకాగా రు 6448 వసూలు, 9, 10 11 వార్డులకోటా రు 2 వేలుకాగా రు 2 వేలు వసూలు. 24, 28 వార్డుల కోటా రు 3 వేలు కాగా రు, 2,400 వసూలు, 24 వ వార్డు కోటా 500కాగా రు. 600 వసూలు, 28 29 వార్డుల కోటా రు. 4 వేలు కాగా 4,556 వసూలు 31 వ వార్డు కోటా రు 3 వేలు కాగా 3 684 వసూలు చేసింది

ప్రజాసంఘాలలో బ్యాంక్స్ యూనిట్ కోటా రు. 10 వేలుకాగా 17,108 ఫ్యాక్టరీ యూనిట్‌కోటా రు 1 వేయి కాగా 1285 అల్యూమినియం యూనిట్ కోటా రు. 500 కాగా 840 వసూలు చేశారు రైల్వే యూనిట్ కోటా రు. ఒక వేయి కాగా కోటాను పూర్తి చేసింది.

మహిళా సంఘం కోటా రు. 2 వేలు కాగా రు 4503 యిప్పటికే వసూలుచేసింది నిర్విరామంగా కృషి చేస్తున్న మహిళా కార్యకర్తలు మరి కొంత వసూలు చేయటానికి తమ కృషిని కొనసాగిస్తున్నారు

రిక్షా కార్మికులచే విచిత్ర వేషాలద్వారా ప్రచారం

గుంటూరుపట్టణ రిక్షాడ్రైవర్స్ యూనియన్ అధ్వర్యాన యీనెల 20 వ తేదీన 11 మంది రిక్షా కార్మికులు విచిత్ర వేషాలు వేసుకుని మహాసభను గురించి ప్రచారం చేశారు

విచిత్ర వేషాలు వేసుకుని ప్రచారం చేసిన కార్మికుల్లో షేక్ గరీబ్, ఖాజావలీ గిరిసాయిరావు, నాజర్, కృష్ణ వెంకటేశ్వర్లు మస్తాన్, వీరయ్య, ఖాసిమ్ ఆకరయ్య, కుడిదేడి ఏసులు వున్నారు.

బాపట్ల తాలూకాలో

బాపట్ల తాలూకాలో యిప్పటి వరకు మొత్తం రు 3500 నిధి వసూలు చేశారు

తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ యార్లగడ్డ మస్తాన్‌రావు వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ వి కృపానందం యేసురత్నం, జయరావులు ప్రచార నిధి వసూళ్ళ కార్యక్రమాన్ని చురుకుగా నిర్వహిస్తున్నారు

తాలూకాలోని ముఖ్య కేంద్రాలలో బ్యానర్లు కట్టటం,పోస్టర్లు అంటించటం వంటి కార్యక్రమం పూర్తి అయింది

తాడికొండలో సభ

గుంటూరు తాలూకా, తాడికొండలో యీనెల 17 వ తేదీన శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

ఈ సభలో ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయకార్యదర్శి శ్రీ వల్లమల గిరి ప్రసాదరావు మహాసభ ప్రాధాన్యత వివరిస్తూ ప్రసంగించారు తాలూకా పార్టీ కార్యదర్శి శ్రీ జొన్నల శివారెడ్డి శాఖకార్యదర్శి శ్రీ చంద్ర[illegible] సీతారామయ్యలుకూడా ప్రసంగించారు

సభ అనంతరం పల్నాటియుద్ధంబుర్రకథను ప్రజానాట్యమండలి దళం చెప్పింది

అమ్మాపురంలో సభ

వరంగల్‌జిల్లా, మానుకోట తాలూకా అమ్మాపురంగ్రామంలో యీనెల 20 వ తేదీన గ్రామసర్పంచ్ శ్రీ సబ్బోజు వీరభద్రయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది

శ్రీయుతులు మద్ది వెంకటయ్య తమ్మెర వెంకటరామనరసయ్యలు మాట్లాడారు.

బహిరంగసభకుముందు 400 మందితో ఊరేగింపు జరిగింది సభ అనంతరం శ్రీకాకుళ మన్య[illegible] బుర్రకథ చెప్పింది

సత్తెనపల్లి తాలూకాలో

పల్నాడు తాలూకాలోని [illegible] మృతవీరుల స్మారక స్థూపం వద్దనుండి బయలుదేరిన ఎర్రజెండా యాత్ర సత్తెనపల్లి తాలూకాలోని [illegible]లో 28 వ తేదీన ప్రవేశించింది

ఈ దళం యిక్కడనుండి తాగిరెడ్డిపాలెం, బెల్లంకొండ, చిన్నాసాపాలెం, గరికపాడు, [illegible] పెదపాడు, కట్టమూరు, [illegible] గుడిపూడి, ముక్కెళ్ళ పెదకూరపాడులకు చేరుకుని అమరావతి [illegible] ఎర్రజెండాను అందచేస్తారు ఈ కార్యక్రమానికి యస్. వెంకటప్పు షేక్ సైదా నాయకత్వంవహిస్తున్నారు

కందుకూరు తాలూకాలో

కందుకూరు తాలూకాలో విద్యార్థి, యువజన సమాఖ్య తరఫున 30 సైకిళ్ళపై రెండు దళాలుగా 35 గ్రామాలలో ప్రచారం చేశారు

కందుకూరు నుండి ఒకదళం, కొండపి నుండి బయలుదేరిన దళాలు పార్టీ కార్యక్రమాన్ని వివరిస్తూ 28 వ తేదీ సాయంత్రం సింగరాయకొండకు చేరుకున్నది సింగరాయకొండలో 500 మందితో ఉత్సాహంగా ప్రదర్శన సాగింది

ఖమ్మంలో 30 వేల వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం

ఖమ్మం జనవరి 23

మహాసభ గౌరవార్థం ఖమ్మంజిల్లాలో యిప్పటివరకు 30 వేల వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వాన్ని, 8 వేల రైతు సంఘ సభ్యత్వాన్ని చేర్పించారు.

తీసుకున్న కోటాను పూర్తిచేసి మహాసభ నాటికి అందించేందుకై కార్యకర్తలంతా అవిరళ కృషి చేస్తున్నట్లు జిల్లా కేంద్రానికి అందిన వార్తలు తెలుపుతున్నారు.

ఖమ్మం తాలూకాలో 14 వేలు మధిర తాలూకాలో 8650, ఇల్లెందు 2300, కొత్తగూడెం 2900 భద్రాచలం, [illegible] 5180 సత్తుపల్లి 2000 బుర్గంపహాడ్ తాలూకా 750, ఖమ్మం పట్టణం 200 వ్యవసాయ కార్మికసంఘ సభ్యత్వాన్ని చేర్పింతగా యీ తాలూకాల్లోనే రైతుసంఘ సభ్యత్వాన్ని 2950, 500 200 564 1080, 500, 275 చేర్పించటం జరిగింది

గిద్దలూరు తాలూకాలో విస్తృత ప్రచారం

ప్రకాశంజిల్లా గిద్దలూరు తాలూకాలో గ్రూప్ మీటింగ్, బహిరంగసభలద్వారా ముమ్మరంగా ప్రచారం సాగుతూంది

ఈ నెల 16 వ తేదీ రోళ్ళపాడు గ్రామంలో 200 మందితో ఊరేగింపు, [illegible] బహిరంగసభ జరిగింది గ్రామ సర్పంచ్ శ్రీ బత్తిని రామయ్య అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ షేక్ కాశిం పీరా వి. వెంకటరంగయ్య టి బసవయ్య, దొనపాటి భూపాలరెడ్డి ప్రసంగించారు

ఈ చిన్నగ్రామం నుండి మహాసభకు రు 1,300 లు విరాళాలు వసూలయ్యాయి

నల్లమల కొండలో వెదురు కట్టెలుకొట్టే కార్మికులు రు 116 విరాళమిచ్చారు

30 మంది యువజన దళం సైకిళ్ళపై 40 గ్రామాలలో ప్రచారం చేసింది

మరో దళం బేస్తవారిపేట పరిసరాలలో 20 గ్రామాలలో ప్రచారం చేసింది

విరాళాలు వసూలు

గత నాలుగైదు సంవత్సరాలుగా కరువుకు గురవుతున్న గిద్దలూరు తాలూకాలో [illegible] వాగ్దానాలు, విరాళాల వసూళ్లు జరుగుతున్నాయి

తురిమెళ్ళలో అటవీశాఖ కార్మికులు రోజుకు రు 116 చొప్పున [illegible] బొప్పువీధి వెదురు కట్టెలుకొట్టే కార్మికులు ఒక్కరోజుకూలి రు 116 ఇచ్చారు. తాలూకాలో రు 10 వేలు వసూలు చేయటానికి తీవ్రంగా కార్యకర్తలు కృషి చేస్తూ వున్నారు ఇప్పటివరకు మొత్తం రు 2 వేలు వసూలయింది.

అమలాపురం తాలూకాలో రు. 2500 వసూలు

తూర్పు గోదావరిజిల్లా అమలాపురం తాలూకాలో యిప్పటికి మొత్తం రు 2500 విరాళాలు వసూలు చేశారు మొత్తం రు 5 వేలు వసూలుచేయడానికి కృషి చేస్తున్నారు.

అమలాపురం పట్టణంలో యీనెల 18, 19 తేదీల్లో జిల్లా కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ తాలూకా సమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి కె వి [illegible] ధనరాజు, కుప్పిరాజు తిరిగి రు 1000 వసూలుచేశారు కార్మికులు, ఉద్యోగులు వ్యాపారులు ఉత్సాహంగా విరాళా లిస్తున్నారు

కొప్పరావూరులో బహిరంగ సభ

21 వ తేదీ రాత్రి గుంటూరు తాలూకా కొప్పరావూరులో కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ సందర్భంగా గ్రామ కమిటీ కార్యదర్శి శ్రీ తలా కృష్ణారావు అధ్యక్షతన సభ జరిగినది రాష్ట్ర కమ్యూనిస్టు కార్మిక సంఘ నాయకులు శ్రీ రాజబహదూర్ గౌడ్, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శులు శ్రీ జొన్నల శివారెడ్డి నార్ని రామకృష్ణయ్య 10వ మహాసభ ప్రాముఖ్యతను వివరించారు గ్రామంలో 210 రూపాయలు విరాళాలు యిచ్చారు మరొక వెయ్యి రూపాయలు 30వ తేదీ నాటికి యివ్వగలమని వాగ్దానం చేశారు

అనంతరం "[illegible]" అను నాటకం ప్రదర్శించబడింది

తూర్పు విప్పర్రు గ్రామంలో బహిరంగ సభ

భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ సందర్భంగా యిటీవల తూర్పు విప్పర్రు గ్రామంలో బహిరంగసభ జరిగింది

సభకు శ్రీ కాంద్రేగుల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు అల్లూరి సర్వేశ్వరరావు మద్దాల వెంకటస్వామి, భూపతిరాజు సుబ్బరాజు పార్టీ 10 వ మహాసభ ప్రాముఖ్యతను వివరించారు

సభానంతరం తూర్పు విప్పర్రు ప్రజానాట్యమండలివారు ఈ రోడ్డు ఎక్కడికి? నాటకాన్ని ప్రదర్శించారు.

విజయవాడ పట్టణంలో వెల్లివిరుస్తున్న కళాప్రాభవం

పదివరాలలో ఎనిమిదిన్నర లక్షల జనాభా గల విజయవాడపట్టణం, కనీసం జిల్లా కేంద్రంగా నైనా పరిగణించబడని విజయవాడ పట్టణం యీనాడు ఎంతో కోలాహలంగా, గ్రామీణవర్గపుస్పిరిట్ ప్రతిబింబించేవిధంగా తనలో [illegible] కనబరుస్తూ ప్రాంతీయ యువ కళాకారుల [illegible] యువతను ప్రతిబింబించే బ్రహ్మాండమైన బ్యానర్స్ వివిధరకాల డిజైనులతో, మార్టియర్స్ కాలంలోని వివిధ డిజైనులతో, వివిధ రకాల వివిధ ప్రాంతీయ మెటీరియల్స్ (తడికలు, తటలు, బుట్టలు, గొడుగులు, జూటాకు గోనె, రెల్లు మొదలైనవి) ఉపయోగించి వివిధరీతులలో అందమైన గేట్లు నిర్మిస్తున్నారు అభివృద్ధి అవుతున్న కళాదృష్టి ప్రతిబింబించేట్లు వివిధ దేశాల నుండి వస్తున్న ప్రతినిధులకు అంతర్‌ప్రాంతీయకళాసంపదాన్ని స్మరణకు తెచ్చేవిధంగా మనోహరమైన వస్త్ర ప్రదర్శనలతో ద్వారాలను తయారు చేస్తున్నారు. మన విజయవాడ పట్టణం లోని ప్రాంతీయ కళాకారులు

భారత కమ్యూనిస్టుపార్టీ 10వ మహాసభలు విజయవాడలో జరుగనున్న తరుణంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గల 20 రాష్ట్రాలనుండి విచ్చేస్తున్న వేలాది ప్రతినిధులకు స్వాగతము పలికే ద్వారాలను రంగులతో ఎంతో చక్కగా, మలచగలిగారు కళాదృష్టితో చూసేవారికి విజయవాడ వస్తున్న అభివృద్ధి గోచరించక తప్పదు

అంతర్జాతీయ స్థాయిలో బౌద్ధయుగంనాటి కళావాఙ్మయాన్ని, కళాప్రాభవాన్ని తిరిగి పునర్నిర్మించగలిగారా అన్నట్లు గేట్లు నిర్మించారన్న భావన కలుగుతోంది భారతదేశంలోనే విజయవాడ పట్టణానికి ఒక సముచితమైన విశిష్ట స్థానాన్ని యివ్వాలన్న మాటను స్ఫురింపచేట్లు నిర్మింపగలిగారు అలా చేయక వెనుకబడిన ప్రాంతంగా ఉండడం మంచిదికాదని హెచ్చరిక చేశారు. అన్నట్లుగా అందరికీ కనపడేలా చేశారు వ్యయంతో కృషితో కళావైభవాన్ని దాటి చెప్పేవిధంగాగేట్లు నిర్మించడంలో ప్రాంతీయ కళాకారులు చేసిన కృషిని అందరూ గుర్తిస్తారు

ప్రాంతీయ కళాభివృద్ధికి, ప్రాంతీయ కళాకారులకుప్రోత్సాహమిచ్చి, ఆహ్వాన సంఘం ఈ10వ మహాసభ సందర్భంగా ప్రాంతీయ కళాకారులను ఉపయోగించుకొని వారిలోని కళానైపుణ్యాన్ని బహిర్గతం చేయుటానికి అవకాశం కల్పించినందుకు ప్రాంతీయ కళాకారులు అందరూ వారికి కృతజ్ఞతా పూర్వక అభినందనలు అందజేస్తున్నారు

అందమైన అచ్చు పనులకు
స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్
మాచవరం(పోస్టు)విజయవాడ-4

మండపేట మున్సిపాలిటీ

వేలం ప్రకటన

మండపేట మున్సిపల్ మార్కెట్‌రోసుము, మేకల, గొర్రెల కబేళా రోసుము 1975-76 సంవత్సరమునకు శిస్తు వసూలు చేసుకొను హక్కును ది 7-3-1975 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నము గం 3 00 లకు మున్సిపల్ కమీషనర్, మరియు స్పెషల్ ఆఫీసర్‌గారిచేగాని వారి అధికారం పొందిన వారిచేగాని మున్సిపల్ ఆఫీసువద్ద బహిరంగముగా వేలం వేయబడును. వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును

(సం.) యస్. యస్. శర్మ
కమీషనర్ మరియు, స్పెషల్ ఆఫీసర్,
మండపేట, మున్సిపాలిటీ

సి.పి.డబ్ల్యు.డి. హైదరాబాదు

విండోటైపు ఎయిర్ కండిషనర్ 1½ టన్నుల కూలింగ్ కెపాసిటీకల్గి 1½ టన్ను స్పీడు కంప్రెసర్ ఫిట్ చేసినది 230 వోల్టుల సింగిల్ ఫేజుమీద ఆపరేట్ చేయుటకు తగినది 50 సైకిల్ ఎ.సి. సప్లయి వోల్టేజి + 10 శాతం మరియు ఇండియన్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్ 1391/1960 కు అనుగుణముగానున్నవి. 5నెంబరు సప్లయి చేయుటకు కొటేషన్లు డూప్లికేటుతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్ నెం.1 సి.పి. డబ్ల్యు. డి. 5-9-188, చాపల్‌రోడ్డు, హైదరాబాదు-500001 వారిచే 10-2-75 సాయంత్రం 3 గంటల లోపల కోరబడుచున్నవి. కొటేషన్ 60 రోజుల వరకు అమలులో ఉంటుంది ఇతర వివరాలకు వ్రాయండి.

davp 635(753)/74

వైర్‌లెస్ ఆపరేటర్లకు ప్రొఫిషియన్సీ సర్టిఫికేట్ పరీక్షలు

ఇండియన్ వైర్‌లెస్ టెలిగ్రాఫీ నిబంధనలు, 1954 ప్రకారం (కమ్యూనికేషన్ రేడియో ఆపరేటర్ సర్టిఫికేట్ ఆఫ్ ప్రొఫిషియన్సీ మరియు వైర్‌లెస్ టెలిగ్రాఫి ఆపరేట్ చేయుటకు లైసెన్సు) వైర్‌లెస్ టెలిగ్రాఫీ/టెలిఫోనీలో వివిధ రకాల ప్రొఫిషియన్సీ సర్టిఫికేట్లు జారీచేయుటకు కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ (వైర్‌లెస్ ప్లానింగ్ అండ్ కో ఆర్డినేషన్ శాఖ) పరీక్షలు జరుపనున్నది. పరీక్షలు ఈ క్రింది కేంద్రాలలో తెలియజేయబడిన తేదీలలో జరుగును.

బొంబాయి: సెయింట్ క్జేవియర్స్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ మహిమ్ రిక్లమేషన్, బొంబాయి-400016. మొదటితరగతి పార్టు I 31-3-75 IIవ తరగతి పార్టు I 31-3-75, పార్టు II 17-3-75.

కలకత్తా: బార్డి టెలిగ్రాఫ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ 136, బి.బి. గంగూలీస్ట్రీట్, కలకత్తా 700012 Iవ తరగతి పార్టు I. 31-3-75, పార్టు II 7-4-75 II వ తరగతి పార్టు I 31-3-75, పార్టు II 7-4-75 స్పెషల్‌క్లాసు 7-4-75 రేడియో టెలిఫోని యం/యం సర్వీస్: 16-4-75.

కటక్: రవెన్‌షా కాలేజి కటక్-3, II క్లాసు పార్టు I 31-3-75, పార్టు II 1-4-75, స్పెషల్ క్లాసు: 1-4-75, రేడియో టెలిఫోని యం/యం సర్వీస్: 4-4-75.

దరఖాస్తు ఫారములు, ఇతర వివరాలను భారత ప్రభుత్వ వైర్‌లెస్ అడ్వయిజర్, మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్స్, సర్దార్ పటేల్ భవన్, పార్లమెంట్ స్ట్రీట్ న్యూఢిల్లీ 110001, వారినుండి ఉచితంగా పొందవచ్చును. పూర్తిచేసిన దరఖాస్తులు క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు లేక ఒరిజినల్ ట్రెజరీ చలాను మొదలగు వాటితో చేరుటకు ఆఖరుతేదీ 6-2-75. అభ్యర్థులు మొదటి/రెండవ తరగతి పరీక్ష పూర్తిగా కూర్చొనుటకు అభిలాషగలవారు రెండు పార్టులు పైన తెలిపిన ఒకే కేంద్రంలో పూర్తి చేయాలి

ఈ పరీక్షలు అర్హతా పరీక్షలుమాత్రమే వేకెన్సీలు పూర్తి చేయుటకు లేక ఉద్యోగముల నిర్దేశింపబడినవికావు.

davp- 713 (4)/74.

కొన్ని సంపన్నదేశాల వైఖరిపై రాష్ట్రపతి విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 22

కొన్ని అభివృద్ధి చెందిన దేశాలతోపాటు అనేక దేశాలు ద్రవ్యోల్బణ భారాన్ని చిన్న పాయంగావున్న ఇతర దేశాలపై రుద్దటానికి ప్రయత్నిస్తున్నాయని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ విమర్శించారు.

శ్రీ అహ్మద్ ఆర్థిక అర్థలిస్టుల రెండవ అంతర్జాతీయ సదస్సును ఈరోజు ప్రారంభించారు

వారం రోజులపాటు జరిగే ఈ సదస్సును ఆర్థిక రంగంలో కోరం నిర్వహిస్తుంది. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ ప్రతినిధులతోపాటు 50 మంది విదేశీ అర్థలిస్టులు కూడా ఈ సదస్సులో పాల్గొంటున్నారు

ప్రస్తుత ధోరణి కొనసాగితే ప్రస్తుత అంతర్జాతీయ వాణిజ్యం, మార్పిడుల విచ్ఛిన్నం అయ్యే ప్రమాదం ఉండడమేకాక, మానవజాతి విస్తృతమైన వర్గం మధ్య యుగాలనాటి జీవన పరిస్థితులనో అంతకంటే కూడా అధ్వాన్న పరిస్థితులనో అనుభవించవలసి వస్తుందని హెచ్చరించారు.

అయిల్ ఉత్పత్తిచేసే దేశాలు ప్రస్తుత ఇంధనసంక్షోభానికి కారణమనే భావనతో తాము ఏకీభవించటంలేదని, అయితే ఆకస్మికంగా పెరిగిన ఇంధన ధరలవల్ల కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యాయని. వీటికి సర్వసమ్మత పరిష్కారాలు కనుగొనవలసి ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు

కాంగ్రెసుపై కామరాజ్ విమర్శ

బెంగుళూరు, జనవరి 22

అధికారంలో కొనసాగడానికి బ్రిటిష్ పాలకులు అనుసరించిన "విభజించి పాలించు" సిద్ధాంతాన్ని ప్రస్తుత ప్రభుత్వం అమలు జరుపుతున్నదని సిండికేట్ కాంగ్రెస్ నాయకులు శ్రీ కె. కామరాజ్ అన్నారు

కర్ణాటక రాష్ట్ర సిండికేట్ కాంగ్రెస్ నిర్వహిస్తున్న కర్ణాటక వెనుకబడిన తరగతుల, షెడ్యూలు కులాల శిబిర మహాసభను శ్రీ కామరాజ్ ప్రారంభించారు.

అయితే ప్రస్తుత బాధ్యతలన్నింటికి కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలే కారణమని నేను అనను ప్రస్తుత సమస్యలు పరిష్కరించుకోవడానికి గాంధీ సూత్రాలను అనుసరించడమే ఏకైక మార్గమని తాను విశ్వసిస్తున్నట్లు శ్రీ కామరాజ్ పేర్కొన్నారు.

దారిద్ర్యం అన్ని దేశాలలో ఉన్నదని చెబుతూ ప్రభుత్వం తన బాధ్యతలను విస్మరిస్తున్నదని విమర్శించారు

దేశంలో నైతిక విలువలు దిగజారిపోతున్నాయి ప్రజలు ఇతరులను మోసం చేయటం నేర్చుకున్నారు ఇది రూపుమాపకపోతేనే దేశం బాగుపడదు అని శ్రీ కామరాజ్ అన్నారు.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ కె.ఎస్. హెగ్డే సభకు అధ్యక్షత వహించారు.

దేశంలో గందరగోళాన్ని సృష్టించటానికే అధికారపార్టీ ఆకస్మిక ఎన్నికలను గురించి మాట్లాడుతున్నదని శ్రీ కామరాజ్ అన్నారు.

తమిళ సంఘం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలని మాత్రమే ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

తమిళనాడుకు ఆహారధాన్యాలు

శ్రీ వెంగళరావు హామీ

హైదరాబాద్, జనవరి 22

ఆహారధాన్యాల విషయంలో తమిళనాడుకు వీలైనంతవరకు సహాయం చేయగలమని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హామీ ఇచ్చారు

తమిళనాడు ఆహారశాఖమంత్రి శ్రీ ఎస్. మాధవన్ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుతో చర్చలు జరిపిన అనంతరం పై విషయాన్ని తెలియజేశారు,

జనవరి 24 వ తేదీన కేంద్ర ఆహారశాఖమంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌తో చర్చలు జరిపిన అనంతరం తమిళనాడుకు ఏ మేరకు ఆహారధాన్యాలను సరఫరా చేయగలిగేది తెలియజేస్తానని శ్రీ వెంగళరావు చెప్పారని అన్నారు. తిరిగి జనవరి 24 న శ్రీ వెంగళరావుతో చర్చలు జరుపుతానని శ్రీ మాధవన్ తెలిపారు.

తమిళనాడుకు ఆహారధాన్యాలు సరఫరా చేయటానికి కేంద్రం అంగీకరించవలసి వుంటుందని, ఈ విషయంపై శ్రీ జగజీవన్‌రామ్‌తో చర్చిస్తానని శ్రీ వెంగళరావు తెలిపారని అన్నారు

భారత్ - అమెరికా వాణిజ్యమండలి

వాషింగ్టన్, జనవరి 22

భారత-అమెరికా వాణిజ్య రంగాలమధ్య ప్రత్యక్ష సంబంధాలను మరింత పెంచుకునేందుకు, సంయుక్త వాణిజ్యమండలిని ఏర్పాటు చేయాలని అంగీకరించారు

భారత్-అమెరికా సంయుక్త కమిషన్‌లోని ఆర్థిక వాణిజ్య ఉపసంఘం రెండు రోజుల చర్చల అనంతరం సంయుక్త వాణిజ్య మండలి ఏర్పాటుకు అంగీకారం కుదిరింది.

రెండు దేశాల జాయింట్ కమిషన్ మార్చిలో ఇక్కడ సమావేశమవుతుంది.

అత్యున్నత ప్రాధాన్యత గల భారత ప్రభుత్వరంగంలోని పారిశ్రామిక, వాణిజ్య ప్రాజెక్టుల మధ్య కూడ సహకారానికి యీ మండలి ఉద్దేశింపబడింది.

అమెరికాకు భారతీయ ఎగుమతులు వృద్ధి పెంచాలని భారత అధికారులు కోరారు.

1974 లో రెండుదేశాల మధ్య వాణిజ్యం రు. 800 కోట్ల మేరకు జరిగింది.

టిటోతో చావన్ చర్చలు

బ్రియోని, జనవరి 22

భారత విదేశాంగశాఖ మంత్రి శ్రీ వై. బి. చావన్ యుగోస్లావియా అధ్యక్షులు టిటోతో నేడు చర్చలు జరిపారు. ద్వైపాక్షిక సంబంధాలు ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులలో అలీనదేశాల పాత్ర, ఇతర విషయాలపై వారు చర్చలు జరిపారు.

రెండుదేశాల మధ్య ప్రస్తుతం నెలకొని ఉన్న సంబంధాల పట్ల చావన్, టిటోలు సంతృప్తిని వెల్లడించారు. రెండుదేశాల మధ్య సంబంధాలను మరింత పటిష్టవంతం చేయవచ్చునని అభిప్రాయపడ్డారు

అంతర్జాతీయ సంబంధాలలో అలీనదేశాల మధ్య మరింత సన్నిహిత సహకారం అవసరమని వారిరువురు తెలిపారు. అలీనదేశాల కార్యకలాపాలను అధికం చేయాలని అభిప్రాయపడ్డారు

భూకంపిత ప్రాంతాల్లో సహాయక చర్యలు నిలిపివేత

చండీఘర్, జనవరి 22

గత ఆదివారం తీవ్ర భూకంపానికి గురైన ప్రాంతాలలో సహాయక చర్యలన్నింటిని వాతావరణం సరిగా లేనందున నిలుపు చేశారు.

గాయపడిన వారిని తరలించటం లోనూ, ఆహార పదార్థాల అందింపు కార్యక్రమంలోను పాల్గొంటున్న విమానాలుగాని, హెలికాప్టర్లుగాని యూనియన్ టెరిటరీ చండీఘర్ నుండి బయలుదేరలేదని అధికార సమాచారం తెలుపుతున్నది. హిమాచల్ ప్రదేశ్ గవర్నర్, ముఖ్యమంత్రి యీ రోజు విమానం ద్వారా భూకంప ప్రాంతాలను చూడాలనే కార్యక్రమాన్ని కూడా వాతావరణం సరిగా లేనందున రద్దు చేసుకున్నారు.

హిమాచల్ ప్రదేశ్‌లో భూకంపానికి గురైన ప్రాంతాల ప్రజలకు విమానాల ద్వారా బ్లాంకెట్లు, అన్నం ప్యాకెట్లు తదితరాలను అందజేయడానికి భారత వైమానిక దళం చేసిన ప్రయత్నాలు వాతావరణం సరిగా లేనందున విఫలమయ్యాయి.

భూకంపానికి గురైన ప్రాంతాలపై దట్టంగా మంచు కురుస్తున్నందున సహాయక చర్యలు సాధ్యం కాలేదని ఎయిర్ కమాండర్ యస్. బి. సింగ్ యు.యన్.ఐ. విలేకరికి తెలిపారు. వాతావరణం సరిగా లేకపోయినప్పటికి పైలట్లు ధైర్యంచేసి సహాయాన్ని అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదన్నారు

తిరిగి భూకంపం

భూకంపానికి గురైన ప్రాంతాలలో నేడు తిరిగి భూమి కంపించినట్లు తెలుస్తున్నది

ఫ్రీ ప్రెస్ గ్రూపు పత్రికల కార్మికుల విజయం

బొంబాయి, జనవరి 22

కార్మిక ప్రతినిధులకు, యాజమాన్యానికి మధ్య ఒప్పందం కుదిరిన దృష్ట్యా ఫ్రీ ప్రెస్ గ్రూపు పత్రికల కార్మికులు 31 రోజులుగా కొనసాగిస్తున్న సమ్మెను నేడు విరమించారు

రేపటినుండి పత్రికలలో పని ప్రారంభమౌతుందని యాజమాన్యం యూనియన్ ప్రతినిధులు ప్రకటించారు.

ఒప్పందం ప్రకారం శ్రీ యస్. బి. కొల్వేను సస్పెండుచేస్తూ జారీచేసిన ఉత్తర్వులను యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకుంటుందని అఖిలభారత పత్రికా ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ కొల్హాట్కర్ తెలిపారు

యాజమాన్యం ఒక ప్రకటన చేస్తూ సస్పెన్షన్ ఉత్తర్వులను ఉపసంహరిస్తామని అయితే శ్రీ కొల్వే "ప్రవర్తనపై మూడు నెలలలోగా విచారణ ప్రారంభమౌతుందని" తెలిపింది.

"ఈనాడు" పత్రిక సిబ్బంది సమ్మె

విశాఖపట్నం, జనవరి 22

విశాఖపట్నంనుండి వెలువడుతున్న తెలుగు దినపత్రిక "ఈనాడు" కార్మికులు, ఎడిటోరియల్ సిబ్బంది నేడు సమ్మె చేశారు

గత రాత్రి పత్రికా యాజమాన్యం ఒక సబ్‌ఎడిటర్‌ను ఎలాంటి కారణాలు చూపకుండానే డిస్మిస్ చేసినందుకు నిరసనగా వారు సమ్మె చేశారు.

వేతన స్కేళ్ళ నిర్ణయం, డిస్మిస్ చేయబడిన సబ్‌ఎడిటర్‌ను తిరిగి పనిలో చేర్చుకొనడం తదితర విషయాలపై యాజమాన్యంతో సంప్రదించేందుకు అయిదుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటుచేశారు.

6.5 మీటర్ల సొరచేప

కోజికోడ్, జనవరి 22

బెస్తవాళ్ళు నిన్న ఇక్కడ సముద్రంలో 6.5 మీటర్ల పొడవుగల సొరచేపను పట్టుకున్నారు ఈ చేప విలువ రు. 4500 ఇంతపెద్ద చేప కోజికోడ్ వద్ద సముద్రంలో లభించడం ఇదే ప్రథమం.

అగ్నిప్రమాదంలో 42 మంది మృతి

మనీలా లో

మనీలా, జనవరి 22

మనీలాలో తూర్పు శివార్లలో గల మార్కెట్‌లో నాలుగు అంతస్తుల భవనంలో జరిగిన అగ్నిప్రమాదంలో కనీసం 42 మంది మరణించారు. మరణించినవారిలో బాలికలు మహిళలు అధికంగా ఉన్నారు

42 మృతదేహాలను వెలికితీయడం జరిగిందని అగ్నిమాపకదళం అధికారులు తెలిపారు

అగ్నిప్రమాదంలో 78 మంది గాయపడ్డారు

జె.పి. ఉద్యమానికి విదేశీ తోడ్పాటు

బరంపురం జనవరి 22

ప్రభుత్వ ప్రగతిశీల విధానాలను దెబ్బ కొట్టేందుకుగాను బీహార్‌లోని జయప్రకాశ్ ఉద్యమానికి కొన్ని విదేశీ శక్తులు పరోక్ష సహాయాన్ని చేస్తున్నాయని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. కె. బరువా నేడిక్కడ విమర్శించారు

గోపాల్‌పూర్ వద్ద కాంగ్రెసు కార్యకర్తల శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తూ దేశంలో ప్రగతిశీల చర్యల అమలును అడ్డుకొట్టేందుకు అభివృద్ధి నిరోధక శక్తులు, స్వార్థపరవర్గాలు శ్రీ నారాయణ్ వెనుక సమీకృతమయ్యాయని చెప్పారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి సమావేశం

విజయవాడ జనవరి 22

విజయవాడ పట్టణ కమ్యూనిస్టుసమితి, బ్రాంచి కమిటీ సభ్యుల ప్రజాసంఘాల బాధ్యుల సమావేశం జనవరి 24 శుక్రవారం సాయంత్రం 6 గంటలకు శివన్ భవన్‌లో జరుగుతుంది.

మహాసభ గూర్చి చర్చించవలసివుండున ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సకాలంలో హాజరుకావాలని పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మిన పోతరాజు నేడొక ప్రకటనలో కోరారు.

కాస్మాస్ 703 ప్రయోగం

మాస్కో, జనవరి 21

సోవియట్ యూనియన్ నేడు కాస్మాస్-703 ను ప్రయోగించింది.

కాస్మాస్‌లోని పరికరాలన్నీ సక్రమంగా పని చేస్తున్నట్లు టాస్ తెలియజేసింది.

సమస్తిపూర్ బాంబు పేలుడుపై ఆచూకీ

పాట్నా జనవరి 22

సమస్తిపూర్ బాంబు పేలుడుపై విచారణ జరుపుతున్న సి.బి.ఐ. అధికారులు నేడు ఈ ఘటనకు సంబంధించిన రహస్యాన్ని ఛేదించటంలో కొంతవరకు విజయాన్ని సాధించారని ఇక్కడికి అందిన వార్తలద్వారా తెలుస్తున్నది.

సి.బి.ఐ. అధికారులు నేడు డజను మందిని విచారించారు కొందరిఇండ్లపై దాడులు జరిపి రహస్య పత్రాలను కనుగొన్నారు,

రైల్వేగార్డు శ్రీ ఆర్య, మోటారు డ్రైవరు ఇండ్లపై అధికారులు దాడులు జరిపారు రైల్వేగార్డు కుమారుడు శ్రీ విజయ్ ఆర్యాను అరెస్టు చేశారు. విజయ్‌ఆర్యాను కొన్ని గంటలపాటు విచారించారు

రైల్వే అధికారి శ్రీ మహాదేవ్‌సాహాకు ఈ ముఠాతో వీరికి సన్నిహిత సంబంధాలు వున్నాయని తెలుస్తున్నది సాహా ఇంటిలో రెండవ బాంబు ప్రేలిన విషయం పాఠకులకు విదితమే

దర్భంగాజిల్లాలోని కొన్ని ప్రాంతాలపై సి. బి. ఐ. అధికారులు గతమూడురోజులలో దాడులు జరిపి కొన్ని పత్రాలను, ఫోటోలను స్వాధీనం చేసుకున్నారు.

బ్రహ్మానందరెడ్డి అగర్తాలా రాక

అగర్తాలా, జనవరి 22

త్రిపురలో రెండురోజులు పర్యటించే నిమిత్తం కేంద్ర హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడికి వచ్చారు.

విమానాశ్రయంలో రాష్ట్రముఖ్యమంత్రి, ఆయన సహచరులు శ్రీ రెడ్డికి స్వాగతం చెప్పారు.

సుబ్రహ్మణ్యం ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జనవరి 22

అంతర్జాతీయ ద్రవ్య నిధి అభివృద్ధి కమిటీల సమావేశాలలో పాల్గొని ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం వాషింగ్టన్ నుండి నేడిక్కడికి వచ్చారు

93 మంది అజ్ఞాత నాగాల అరెస్టు

కొహిమా, జనవరి 22

చైనాకు వెళ్ళేందుకు ప్రయత్నిస్తున్న అజ్ఞాత నాగాలలో ఇంతవరకు 93 మందిని అరెస్టుచేసినట్లు అధికారవర్గాలు నేటి రాత్రి తెలిపాయి.

జైత్రయాత్రా దళాలు

(1 వ పేజీ తరువాయి)

యువ కమ్యూనిస్టులు అరుణపతాకకు స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ నారాయణ, ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కోశాధికారి శ్రీ రామమూర్తి ప్రభృతులు అరుణ పతాకానికి స్వాగతం చెప్పిన వారిలో ఉన్నారు. ఈ పతాకం విజయవాడ చేరుకునే వరకు జైత్రయాత్ర దళానికి శ్రీ నారాయణ నాయకత్వం వహిస్తున్నారు.

జైత్రయాత్ర ఇచ్ఛాపురం నుండి శ్రీకాకుళం చేరుకోగానే ఘనస్వాగతం లభించింది. విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలు పేద ప్రజానీకం పెద్ద ఎత్తున ఊరేగింపులో పాల్గొన్నారు. శ్రీకాకుళం ప్రధాన వీధుల గుండా అరుణ పతాకను ఊరేగించారు

చిట్టివలసలో 2వేలమందితో బహిరంగ సభ

జైత్రయాత్ర దారి పొడుగునా గ్రామాలలో ఘన స్వాగతాన్ని స్వీకరిస్తూ చిట్టివలస చేరుకొంది

అక్కడ 2 వేలమంది కార్మికులు పేద ప్రజలు ఊరేగింపుగా వచ్చి అరుణ పతాకానికి స్వాగతంచెప్పి తమ అభిమానాలు ప్రకటించారు

అనంతరం జరిగిన బహిరంగ సభలో అఖిల భారత యువజన నాయకులు శ్రీ అమరేంద్రసిన్హా మణిపూర్ విద్యార్థి ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ దొరాసింగ్, రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నారాయణ కార్యదర్శి శ్రీ రామమూర్తి, విద్యార్థి నాయకులు బి. ఎ. రామారావు వెంకటప్పయ్య ప్రభృతులు ప్రసంగించారు

విజయవాడలో జరగనున్న పార్టీ సభ మహాసభ ప్రాధాన్యతను అరుణ పతాక జైత్రయాత్ర విశేషాలను, తమ అనుభవాలను వారు వివరించారు

విశాఖజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ ఎం.వి. భద్రం, కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ పి. సన్యాసిరావుతోసహా అనేక మంది కమ్యూనిస్టుపార్టీ నాయకులు యీ సభలో పాల్గొన్నారు.

ఈ జైత్రయాత్ర చిట్టివలసనుండి అనకాపల్లి మీదుగా విజయవాడకు ప్రస్థానం సాగిస్తున్నది

కాశ్మీర్ దళానికి బెల్లంపల్లిలో స్వాగతం

20 వ తేదీన ఆదిలాబాద్ చేరుకొన్న కాశ్మీర్ ఎర్రజండా జైత్రయాత్రాదళం బెల్లంపల్లికి బయలుదేరింది

దారిలో రోడ్డుప్రక్కన గ్రామాల యువజనులు స్వాగతంచెప్పే బ్యానర్లతో యువజన సమాఖ్య జెండాలు చేబూని 10 వ మహాసభ జిందాబాద్ అని నినాదాలిస్తూ ఘనంగా స్వాగతం ఇచ్చారు

ప్రతి కేంద్రంలోను ఎర్రజెండాకు పూలదండలు వేశారు. వృద్ధులుసైతం దారికిరువైపుల నిలిచి సంతోషాన్ని వ్యక్తంచేశారు.

ఇంద్రవల్లి గ్రామంలో 500 మంది ప్రజలు ఎర్రజెండాకు ఘనమైన స్వాగతం చెప్పారు.

ఉట్నూరు తాలూకా యువజన సంఘ కార్యదర్శి శ్రీ అబ్బిలాల్ నాయకత్వాన రూపాయినోట్ల దండలు ఎర్రజండాకు వేశారు

షాంపూర్, ఉట్నూరు, జనగాన్ గ్రామాల్లో వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, గిరిజన గ్రామాల ప్రజలు బ్రహ్మాండమైన స్వాగతం ఇచ్చారు.

ఆసిఫాబాద్ పట్టణానికి చేరుకోగానే పట్టణానికి చుట్టుపట్ల గ్రామాలనుండి వచ్చిన 200 మంది కార్యకర్తలు పార్టీ కార్యదర్శి, సహాయ కార్యదర్శి శ్రీ పి. సత్యయ్య, శ్రీ టి. నారాయణ నాయకత్వాన జైత్రయాత్రా దళానికి స్వాగతం చెప్పి, పట్టణవీధుల్లో ఊరేగింపు జరిపారు.

ఆ తరువాత ఎర్రజండా జైత్రయాత్రా దళం మధ్యాహ్నం 2 గంటలకు బెల్లంపల్లి చేరుకుంది

బెల్లంపల్లిలో 2 వేల మందిస్త్రీ పురుషులు, కార్మికులు, యువజన, విద్యార్థులు మైలు పొడుగున బారులుతీరి నిలిచి, నినాదాలతో నృత్యాలుచేస్తూ, డప్పు వాయిద్యాలతో అపూర్వంగా స్వాగతం ఇచ్చారు

మహిళలు ఎర్రజండాకు హారతి ఇచ్చి, పూలమాలలు వేశారు.

స్వాగత కార్యక్రమానికి జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ బి. గంగారాం యూనియన్ కార్యదర్శి శ్రీ కె. కుమారస్వామి, పట్టణ యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ టి. మల్లేష్, పట్టణ పార్టీ కార్యదర్శి శ్రీ బి. బుచ్చయ్య, సహాయ కార్యదర్శి శ్రీ సి. హెచ్. నర్సయ్య నాయకత్వం వహించారు.

ఊరేగింపులో రంగపేట, గురజాల్ గ్రామాల ప్రజలుకూడా వచ్చి పాల్గొన్నారు.

రాత్రి 5 వేలమందితో పెద్ద బహిరంగ సభ జరిగింది. జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ బి. గంగారాం అధ్యక్షత వహించారు

సభలో ప్రదేశ్ యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ పుల్లారెడ్డి, అఖిల భారత యువజన విద్యార్థి నాయకులు శ్రీయుతులు జోగేంద్ర ప్రసాదిసింగ్, అంబాలా జిల్లా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ బాపురెడ్డి ప్రసంగించారు.

కళ్యాణఖనిలో స్వాగతం

ఎర్రజండా కళ్యాణఖనిలో ప్రవేశించే ముందుగానే దాదాపు 500 మందికార్మికులు, విద్యార్థులు, యువజనులు రెడ్‌షర్టు వాలంటీర్లు ఎదురేగి స్వాగతం చెప్పారు.

శ్రీ సంజీవరావు నాయకత్వాన కళ్యాణి ఖని ప్రజానాట్యమండలి బృందం స్వాగత గీతాలతో ఆహ్వానం పలికారు

పట్టణ పార్టీ కార్యదర్శి శ్రీ యస్. కిష్టయ్య, యూనియన్ నాయకులు శ్రీ నరసింహారావు, యువజన నాయకులు శ్రీరాములు నాయకత్వాన ఊరేగింపుసాగగా బాలసంఘం సభ్యులు కుమారి వాగమణి, కుమారి విజయలక్ష్మి ఎర్రజండాకు పూలమాలలు వేసి హారతులు పట్టారు.

కళ్యాణ ఖని మార్కెట్టువద్ద జరిగిన సభలో శ్రీ పుల్లారెడ్డి పట్టణ పార్టీ కార్యదర్శి శ్రీ ఎన్. కిష్టయ్య ప్రసంగించారు

మంచిర్యాలలో

జైత్రయాత్రా దళం మంచిర్యాల చేరగానే కాలేజి విద్యార్థులు స్వాగతం చెప్పి పూలమాలలు వేశారు

రెండు సాంస్కృతిక బృందాలు పాటలు పాడుతుండగా ఎర్రజండా జైత్రయాత్ర ముందుకు సాగింది

మంచిర్యాల చరిత్రలో యింతకుముందు ఎన్నడూ కనీ విని ఎరుగని ఉత్సాహంతో కార్మికులు, విద్యార్థులు, ప్రజానీకం రోడ్ల కిరుప్రక్కల నిలిచి ఎర్రజెండా జైత్రయాత్రకు స్వాగతం చెప్పారు

మంచిర్యాలవరకు శ్రీయుతులు బాపురెడ్డి బి. గంగారాం, కుమారస్వామి జైత్రయాత్ర వెంట వున్నారు

ముఖ్యమంత్రికి మెమోరాండం

పొగాకు ఉత్పత్తిదార్ల చే

హైదరాబాద్, జనవరి 22

ప్రకాశం, నెల్లూరు జిల్లాల వర్జీనియా పొగాకు ఉత్పత్తిదారుల ప్రతినిధివర్గం నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావును కలుసుకొని మెమోరాండం అందజేసింది.

పొగాకుకు గిట్టుబాటు అయినధర లభించేటట్లు చూడాలని 50 మంది సభ్యులుగల ప్రతినిధివర్గం మెమొరాండంలో కోరింది గిట్టుబాటైన ధర లభించకపోయినట్లయితే పొగాకు ఉత్పత్తి తగ్గగలదని ఫలితంగా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గగలదని తెలిపారు దాదాపు 5 వేలమంది రైతులు పొగాకు పంటపై ఆధారపడి వున్నారని తెలిపారు

వచ్చే నెలలో ఈ విషయంపై చర్చలు జరుపుతానని ముఖ్యమంత్రి హామీయిచ్చారు.

డ్రైడాక్ గోడ నిర్మాణం ప్రారంభం

విశాఖపట్నం జనవరి 22

తూర్పు నావల్ కమాండ్‌కు చెందిన డ్రైడాక్ ప్రాజెక్టు వద్ద గోడ నిర్మాణానికి లెఫ్టినెంట్ జనరల్ బి. యన్. దాస్ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు

సైనిక ప్రధాన కార్యాలయం చీఫ్ ఇంజనీర్‌గా శ్రీ దాస్ మూడు రోజుల పర్యటనకు ఇక్కడకు వచ్చారు. తూర్పు నౌకాదళాధిపతి వైస్ అడ్మిరల్ కె. యల్. కులకర్ణితో ఆయన చర్చలు జరిపారు.

మురికికాల్వలో మునిగి ముగ్గురి మృతి

మద్రాసు, జనవరి 22

ట్రిప్లికేన్ ప్రాంతంలో నేటి ఉదయం మురికినీళ్ళ కాల్వలో మునిగి ముగ్గురు కార్పొరేషన్ కార్మికులు మరణించారు

కాల్వను పరిశుభ్రం చేయటానికి కాలువను బాగుచేసేందుకు ఏర్పాటుచేసినరంధ్రం గుండా ఒక కార్మికుడు దిగాడు. ఆయన బయటికి రాకపోయేటప్పటికి మరోయిద్దరు ఒకరివెంట ఒకరు కాలువలోకి వెళ్ళారు.

శ్రీ రాజేశ్వరరావు ఉద్ఘాటన

(1 వ పేజీ తరువాయి)

కమ్యూనిస్టుపార్టీతో కలిసి జె.పి. ఉద్యమాన్ని ఓడించడానికి ముందుకు రావడం ముదావహం

నేడు అత్యంత అనుకూలంగా వున్న అంతర్జాతీయ పరిస్థితి మనదేశంలో ప్రజాతంత్ర ఉద్యమం పురోగమించడానికి ఇతోధికంగా తోడ్పడుతుంది

అంతర్యుద్ధం తప్పదా?

మేము అంతర్యుద్ధాన్ని కోరడంలేదు. కాని శ్రీ జయప్రకాశ్ నారాయణ అస్థిరతను, అరాచకాన్ని రెచ్చగొట్టి కల్లోలం సృష్టించ యత్నిస్తున్నారు. జనసంఘ్, భారతీయ లోక్‌దళ్ ఆనందమార్గ్, ఆర్. ఎస్. ఎస్. వంటి అభివృద్ధి నిరోధక ఫాసిస్టుశక్తుల్ని కూడగట్టి పోరాటానికి సిద్ధపడుతున్నారు వారు ప్రగతిశీల శక్తులు అందరి రక్తమేగాక ప్రధాన మంత్రి రక్తంకూడా చిందాలని చూస్తున్నారు

శ్రీ జయప్రకాశ్ అనుసరిస్తున్న దమన పద్ధతులు, హత్యా రాజకీయాలు, అంతర్యుద్ధానికి దారి తయారవుతున్నట్లు స్పష్టమవుతోంది

దీన్ని మేము అమూలాగ్రం ప్రతిఘటిస్తాం ప్రగతిశీల ప్రజానీకం మాతో కలిసివస్తుంది

ప్రతిఘాతక శక్తుల దాడి నుండి తమను తాము రక్షించుకోవడం ప్రజలకు తెలుసు

శ్రీ జయప్రకాశ్ లక్ష వాలంటీర్లను తయారుచేస్తున్నట్లు ప్రకటించారు. కమ్యూనిస్టుపార్టీకి కూడా నేడు అన్ని రాష్ట్రాల్లోను కలిసి 50వేల వలంటీర్లు వున్నారు. అభివృద్ధి నిరోధక శక్తులు తమవలంటీర్లను కర్రలు, కత్తులతో తయారు చేయించే అధికారం వుంటే ఆ అధికారం మాకూ వుంది

ఉప ఎన్నికలు

జబల్‌పూర్ పార్లమెంటరీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమిని గురించి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ఉప ఎన్నికలు రాజకీయ విధానాలపై తీర్పు నివ్వజాలవన్నారు

ప్రజల్లోవున్న అసంతృప్తిని తొలగించడానికి కాంగ్రెస్ నరోరా శిబిరంలో ఆమోదించిన 13 అంశాల కార్యక్రమాన్ని అమలు జరపాలని శ్రీ రాజేశ్వరరావు డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రాంతాలు ప్రజల్లోని అసంతృప్తిని గుర్తించకపోతే నష్టపోయేది వారేనని అన్నారు

గుత్తపత్రికల బాధ

కొన్ని గుత్తపత్రికలు కమ్యూనిస్టుపార్టీ విప్లవ మార్గాన్ని విడిచిపెట్టి రివిజనిస్టులైపోయిందని విపరీతంగా బాధపడుతున్నాయి. కమ్యూనిస్టుపార్టీ రివిజనిస్టుపోతే వారు సంతోషించాలికదా? మరి ఈ బాధ ఎందుకు? అని శ్రీ రాజేశ్వరరావు ప్రశ్నించారు

కమ్యూనిస్టుపార్టీని భూమిపైగల ఏ శక్తీ అణగద్రొక్కలేదు అని శ్రీ రాజేశ్వరరావు స్పష్టీకరించారు.

ముఖ్య ప్రకటన

విజయవాడ బావాజీపేట 4 వ క్రాసు రోడ్డులో NTS 715 లో 15828/A అసెస్‌మెంటు నంబరుగల సుమారు 184 చ. గజ స్థలములో నాకు మేడయున్నూ ముందుభాగములో ఒక పెంకుటిల్లున్నూ గలవు. సదరు ఆస్తి నా స్వార్జితమై యున్నది. గత 11 సంవత్సరములుగా నాతో సహధర్మచారిణిగా వుంటూయున్న సువర్ణలత అను ఆవిడ ఎడల నాకుగల ప్రేమాతిశయముతో స్థలమును నేను కొని ఆవిడపేర పెట్టి, పై యింటిని నిర్మించి యున్నాను కాని సదరు సువర్ణలత గత 1½ సంవత్సరముల కాలము నుండి దుర్నడతకు అలవాటుపడి నన్ను విడిచి ఆ స్థిని పరాధీనం చేయ ప్రయత్నించుచున్నది. పై ఆస్తి ఆవిడ పేర నామమాత్రముగా వున్నదేగాని ఆవిడ అన్యాక్రాంతము చేయుటకుగాని, దానిని హామీగా వుంచి బాకీలు చేయుటకుగాని ఎలాంటి హక్కు లేదు. కనుక ముందు హెచ్చరికగా యిది అందరికి తెలియజేయడమైనది

ఇట్లు
లేళ్ళ నాగమల్లేశ్వరరావు
విజయవాడ, 23-1-75

తణుకు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు గ్రామ పంచాయతీ ఏరియాలోని క్రొత్తగుండ్లకు డోరునెంబరు ప్లేట్లు మరియు వీధులకు, పేర్ల తెలుపుబోర్డులు ఈ దిగువ షెడ్యూలు దాఖలా పని చేయుటకు ది 5-2-1975 తేదీ సాయంత్రం గం 4.00 వరకు సీలువేయబడిన టెండర్లు ఈ పంచాయతీ స్పెషల్ ఆఫీసరువారిచే స్వీకరించబడి అదేరోజు సాయంత్రం గం 4.30 లకు హాజరుకాబడిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ఇతర విషయములు పంచాయతీ ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును.

		తెలుపవలసిన రేటు	డిపాజిట్టు సొమ్ము
1	డోరునెంబరు ప్లేట్లు 3 7/8"×15/16" జింకురేకు నలరంగుపై తెలుపు అంకెలు	1 క	60.00
2	వీధిపేర్ల తెలుపు బోర్డులు 1'-6"×0'-4½" నీలం రంగుపై తెలుపు అక్షరములు	1 క	

(సం) కె. లక్ష్మీపతిరావు
స్పెషల్ ఆఫీసరు

నిత్య యౌవ్వన శోభతో విరాజిల్లుటకు
శంఖు మార్కు లుంగీలనే ధరించండి
K.E Md. ABOOBACKER
REGD TRADE MARK
శంఖు మార్కు
లుంగీలు
చేతిగుడ్డలు
మొహమదు అబూబకర్ & కంపెనీ
1 వ తంబుచెట్టి వీధి, మదరాసు-600001
బ్రాంచీలు : మధురై • సిలాన్ • కలకత్తా
SUBHODAYA

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి వెంకటేశ్వరరావు, ఎడిటర్ : సి రాఘవాచారి,
ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-520004 R. No. 1138/57.

నేడే విడుదల - ఉదయం ఆటతో

రెండు అవార్డులు అందుకున్న
శ్రీవిజయభట్ అందించు



వినోద్‌మెహ్రా రీనారాయ్ కలర్
ఓంప్రకాశ్ మెహమూద్
దర్శకత్వం అరుణ్‌భట్
సంగీతం కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
ఆంధ్ర: క క ఫిలింస్ రిలీజ్
నైజాం: విషాల్ ఫిలింస్ రిలీజ్

విజయవాడ - శేష్‌మహల్ (A C.)
వైజాగ్ - మనోరమ (ఓంక్స్)
గుంటూరు - రంగమహల్
ఆదోని - మెహబూబియా

మెహమూద్ హాస్యం
ఈచిత్రంలో ప్రత్యేక ఆకర్షణ

వినోదం .... ఉద్రేకం .... సమ్మిళితమైన చిత్రం!

---

5 వ ప్రణాళికలో రు. 33 కోట్లు పరిశ్రమలకు పెటుబడి

రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ పథకాలు

హైదరాబాద్, జనవరి 22

5 వ ప్రణాళికాకాలంలో రు 327 కోట్లు పెట్టుబడిని రాబట్టేందుకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ రు 32.70 కోట్ల పెట్టుబడిని పెట్టనున్నది. ఇందువలన ప్రత్యక్షంగా 50 వేల మందికి, పరోక్షంగా 1 లక్ష 50 వేలమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి

ఈ విషయాన్ని వెదిక్కడ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ పి రామచంద్రారెడ్డి పత్రికా వారికి తెలియ చేస్తూ సంయుక్త రంగంలో పెన్సు, ట్యూబులు, స్పాంజి ఐరన్ నైలాన్ ఫిలమెంటు యారన్, పైపు రైటర్లు, కాలిక్యులేటర్లు రిఫ్రాక్టరీస్, పల్పు పేపర్ రేయాన్, గేర్ పల్లు పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ జూట్ మిల్లు కాస్టిక్ సోడా లాంటి పరిశ్రమలకు 23 లైసెన్సులు పొందినటు తెలిపారు.

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల వ్యాప్తికి ప్రయత్నించగలమని అన్నారు.

రాయలసీమలో ముఖ్యమైన కాగితం పరిశ్రమతోపాటు ఆరు పరిశ్రమలను వెనుకబడిన ప్రాంతాలో నెలకొల్పడం జరుగుతుందని తెల్పారు

తెలంగాణాలో రు 12 71 కోట్లు రాయలసీమలో రు 9 79 కోట్లు, సర్కారు జిల్లాలో రు 10 20 కోట్లమేరకు పెట్టుబడులు పెట్టగలమని శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు

వెనుకబడిన ప్రాంతాలతోపాటు గిరిజన ప్రాంతాల్లో కూడా పరిశ్రమల వ్యాప్తికి కార్పొరేషన్ కృషి చేయగలదని తెలిపారు గిరిజన ప్రాంతంలో ఒక జూట్ మిల్లును నెలకొల్పగలమని అన్నారు

రాష్ట్రంలో పరిశ్రమల వ్యాప్తికి సహాయం చేయాల్సిందిగా కార్పొరేషన్ పారిశ్రామికాభివృద్ధి బ్యాంకును కోరినట్లు తెలిపారు.

రకరకాల వేషాలలో
అందమైన అమ్మాయిలను
పెళ్లిచేసుకొని
డబ్బుతో పారిపోతున్న

భయంకర మోసగాని
యదార్థ గాథ!!

వో మైఁ నహీఁ
ఈస్ట్‌మన్‌కలర్

దర్శక నిర్మాత మోహన్‌సైగల్
రాజశ్రీ పిక్చర్స్ (P) LTD. రిలీజ్

5 వ వారం హైదరాబాద్: నవరంగ్ A/C లో

నేడే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!

విజయవాడ.... లీలామహల్
వైజాగ్........ శ్రీలీలామహల్ A/c
గుంటూరు.... శ్రీలీలామహల్
రాజమండ్రి ఊర్వశి A/c

ముగింపు వరకు చెప్పవద్దు!!!

మహిళాలోకాన్ని విశేషంగా
ఆకర్షిస్తున్నందున చాలాచోట్ల
టిక్కెట్లు అందక తిరిగి
వెళ్ళుచున్నందువలన
27-1-75 సోమవారం
ఉదయం 11 గంటలకు

శ్రీలక్ష్మి ప్రొడక్షన్స్

దేవుడు చేసిన పెళ్లి

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం తాతినేని రామారావు నిర్మాత ఎ.పూర్ణచంద్రరావు

స్త్రీలకు మాత్రమే
అన్ని కేంద్రాల్లో
ప్రత్యేక ప్రదర్శనలు
ఏర్పాటు చేయబడినవి

ఈస్ట్‌మన్ కలర్

లక్ష్మి ఫిలింస్

స్త్రీలు, పురుషులు, పిల్లలు, పెద్దలు
అనే తారతమ్యాలు లేకుండా
అందర్నీ ఆకర్షించి
తెలుగు దేశమంతటా
విజయభేరి మ్రోగిస్తున్న
ఈనాటి మేటి చిత్రం....

రాజ్‌బాబు సమర్పించు
బాబ్ అండ్ బాబ్ ప్రొడక్షన్స్.....

ఎవరికివారే యమునాతీరే!

స్క్రీన్‌ప్లే-మాటలు-దర్శకత్వం:
దాసరి నారాయణరావు

6 వ వారం



శ్రీ దాసరి
నారాయణరావు
ప్రతిభకు
మరో
మచ్చుతునక!

కథ:
రాజబాబు
నిర్మాతలు:
డి. కుమార్‌జీ, శ్రీరాజ్
నిర్వహణ: దిడ్డి శ్రీహరిరావు
ఆంధ్ర: రఘురామ ఫిలింస్ (తారకరామ).
సీడెడ్. నవభారత్ ; నైజాం: శ్రీ తారకరామ

THARAKARAMA

నేడే విడుదల ఉదయం ఆటతో ప్రారంభం
సుందర్‌లాల్ నహతా సమర్పించు
నహతా ఫిలిం ఎంటర్‌ప్రైజెస్ వారి

మోసగాడా పెళ్లామా

దర్శకత్వం:
బి.ఏ.సుబ్బారావు



మాటలు: యస్.ఆర్.నంది సంగీతం: యస్.హనుమంతరావు కెమెరా: శ్రీకాంత్ మూర్తి, యస్.యస్.ప్రకాశం కళ: బి.చలం రాజశ్రీ రిలీజ్